ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 287, పేజీలు - 08
సోమవారం, జనవరి 29, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# బీఆర్ఎస్ తెలంగాణకే పరిమితమా.?

## - దేశంలో ప్రభావం లేనట్టేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు. నిన్నటి మాట నేడు మారిపోవచ్చు. నిన్న పరిస్థితి రేపు ఉండకపోవచ్చు. సో.. రాజకీయాల్లో నాయకులకు వ్యూహాలు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. ఇప్పుడు తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం భారత్ రాష్ట్ర సమితి కూడా తన వ్యూహాలను మార్చుకున్నట్టు తెలుస్తోంది. పరిస్థితులు ప్రభావాలు కీలక అంశాలు ఎదురవుతున్న సవాళ్లు ఇప్పటికే ముంచెత్తిన కష్టాలు వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పరిమితం చేసుకుందని పక్కా సమాచారం.

### ఏంటీ వ్యూహం.?

తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని స్థాపించి ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. రాష్ట్రాన్ని సైతం ఇదే పేరుతో సాధించారు. వరుసగా తెలంగాణలో ఆయన అధికారంలోకి కూడా వచ్చారు. అయితే రెండో దఫా అధికారంలోకి వచ్చాక కేసీఆర్ తన పార్టీని జాతీయ స్థాయిలో విస్తరించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే టీఆర్ ఎస్‌ను కాస్తా భారత రాష్ట్రసమితిగా మార్చారు. ఈ పార్టీని దేశవ్యాప్తంగా ప్రచారంలోకి తీసుకువచ్చి 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఇతర ప్రాంతీయ పార్టీలను కూడగట్టి తృతీయ పక్షం ఏర్పాటుకు వ్యూహం సిద్ధం చేశారు.

### రాష్ట్రాలు చుట్టేసి..

ఈ క్రమంలో కర్ణాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర సహా బిహార్, ఉత్తరప్రదేశ్‌లలో తనతో కలిసి వచ్చే వారిని కలుపుకొని ముందుకు సాగాలని భావించారు. మొత్తంగా కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ఒక పెద్ద యుద్ధమే ప్రకటించారు. ఇతర పార్టీలకు కూడా ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే తమిళనాడుకు ఒకటికి పదిసార్లు కేసీఆర్ వెళ్లారు. ఇక, మహారాష్ట్రకు కూడా ఇలానే పయనమయ్యారు. తన వ్యూహాలను వివరించి జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వంపై పోరాడదామన్నారు.

### యూటర్న్ ఎందుకు.?

జాతీయ స్తాయిలో చక్రం తిప్పాలని అనుకున్న మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని కేవలం రాష్ట్రానికే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలి సింది. శుక్రవారం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో అంతర్గతంగా ఈ నిర్ణయం వైపే కేసీఆర్ మొగ్గు చూపినట్టు విశ్వసనీయ సమాచారం. మరి ఇలా ఎందుకు జరిగినట్టు.? బీఆర్ఎస్ గా పార్టీని మార్చడం వెనుక ఉన్న వ్యూహాన్ని హటాత్తుగా ఎందుకు మార్చుకున్నారనేది ఆసక్తికర విషయం. దీనికి ప్రధానంగా తెలంగాణలో మూడో సారి కూడా గెలుస్తామని అనుకున్న పార్టీ ఓడిపోవడం, కేంద్రంలో మోడీ ప్రభుత్వం, ఆయన వ్యక్తిగత ఇమేజ్ కూడా రెట్టింపు అయిందన్న సంకేతాలు, ప్రాంతీయ పార్టీలతో సమన్వయ లేమి వంటివి కారణాలుగా ఉన్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు అనారోగ్య సమస్యలు కూడా వెంటాడుతున్నాయి.

### 16 స్థానాల్లోనే పోటీ

ఇక, వీటితో పాటు కంటికి కనిపించని రెండు కారణాలు ఉన్నాయని కూడా చెబుతున్నారు. మాజీ సీఎం కుమార్తె కవితపై లిక్కర్ కేసు ఉండడం, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై అవినీతి మరకలు పడిన దరిమిలా 6లో

## తొమ్మిదోసారి సీఎంగా
# నితీశ్ ప్రమాణ స్వీకారం

### - బిహార్‌లో కొలువు దీరిన కొత్త ప్రభుత్వం

- ఏడాదిన్నరలో మళ్లీ కూటమి మార్చిన నితీశ్ కుమార్
- మలుపులు తిరుగుతున్న బిహార్ రాజకీయ చదరంగం
- బీజేపీ నుంచి ఇద్దరికి డిప్యూటీ సీఎంలుగా అవకాశం



**పాట్నా (ప్రశ్న న్యూస్)** బిహార్ ముఖ్యమంత్రి జేడీయూ అధినేత నితీశ్ కుమార్ రికార్డుస్థాయిలో తొమ్మిదో సారి ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నితీష్ కుమార్‌తో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ప్రమాణం స్వీకారం చేయించారు. తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నితీశ్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. 6లో

# జగన్ ఎన్నికల వరాలు

## - ముహూర్తం ఫిక్స్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. సీట్ల ఖరారు వేళ పార్టీల్లో కొత్త పరిణామాలు తెర మీదకు వస్తున్నాయి. ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే తన పార్టీ అభ్యర్థులను దాదాపు ఖరారు చేసారు. ఒకటి, రెండు రోజుల్లోనూ తుది జాబితా ప్రకటనకు సిద్ధం అవుతున్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన జగన్ ఈ ఎన్నికల్లో కొత్త వరాల ప్రకటనకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ ప్రభుత్వ హాయంలో అసెంబ్లీ చివరి సమావేశాలకు రంగం సిద్ధమవుతోంది.

### ఓట్ ఆన్ అకౌంట్

ఏపీలో ఎన్నికల వేళ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. భీమిలి సభ ద్వారా ఎన్నికల సమరశంఖం పూరించిన జగన్ వచ్చే నెల 1న ఏలూరు, 3న అనంతపురంలో సిద్ధం సభల నిర్వహణకు నిర్ణయించారు. ఆ వెంటనే ఫిబ్రవరి 6వ తేదీ నుంచి అసెంబ్లీ నిర్వహణ దిశగా కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో దీని పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఎన్నికల సమయంలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టే వెసులుబాటు ప్రభుత్వానికి ఉండదు. దీంతో, 2024 ఏప్రిల్ - జూన్ వరకు మూడు నెలలకు సంబంధించి బడ్జెట్ ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఫిబ్రవరి1న కేంద్రం ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ను ప్రతిపాదించనుంది.

### ఎన్నికల వరాలు

కేంద్రం చేసే ప్రతిపాదనలకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం బడ్జెట్ కు తుది రూపు ఇవ్వనుంది. ఈ నెల 31న జరిగే మంత్రివర్గ సమావేశం లో ఎన్నికల వరాలకు సంబందించి కీలక నిర్ణయాలు 6లో

# రేవంత్ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు

## - బెర్తులు దక్కేదెవరికి.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీ, పాలనా పరంగా వేగంగా తన ఆలోచనలను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులు భర్తీ చేసిన రేవంత్ ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ గురించి కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. ఫిబ్రవరి ద్వితీయార్థంలో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందని అంచనా. ఈ లోగానే మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నారు.

### మంత్రివర్గ విస్తరణ

ముఖ్యమంత్రి రేవంత్ తన మంత్రివర్గ విస్తరణకు నిర్ణయించారు. మొత్తం 18 మంది వరకు మంత్రివర్గంలో అవకాశం ఉంది. దీంతో, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు బెర్తులను భర్తీ చేసేందుకు కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి రెండో వారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆ తరువాతి వారంలో ఎప్పుడైనా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది. ఈ లోగానే పూర్తి కేబినెట్ తో పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ మేరకు జాబితాకు హైకమండ్ ఆమోదం కోసం వేచి చూస్తున్నారు. అధినాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ఫిబ్రవరి తొలి వారంలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పార్టీ వర్గాల సమాచారం.

### బెర్తులు దక్కేదెవరికి

ఇక, రేవంత్ మంత్రివర్గంలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం దక్కలేదు. ఇప్పుడు ఆ జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తూనే సామాజిక సమీకరణాల ఆధారంగా కొత్త మంత్రులను ఖరారు చేయనున్నారు. అదిలాబాద్ నుంచి గడ్డం బ్రదర్స్ మంత్రివర్గంలో స్థానం ఆశిస్తున్నారు. అయితే సామాజిక సమతుల్యతలో వీరికి అవకాశాలు దక్కటం కష్టంగా మారుతోంది. అదే జిల్లా నుంచి వెలమ వర్గానికి చెందిన 6లో

## 45 రోజుల్లో 12 కోట్ల మందికి పైగా
# మహిళల ఉచిత ప్రయాణం

### - టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో 'ఉచిత బస్సు ప్రయాణం' ఓ చారిత్రక నిర్ణయమని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. 'మహాలక్ష్మి' పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో 45 రోజుల్లో 12 కోట్ల మందికి పైగా మహిళలు ఉచితంగా ప్రయాణించినట్లు వెల్లడించారు. నాంపల్లిలోని తెలుగు వర్సిటీ బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకల్లో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. అనౌన్స్ మెంట్, ఎంక్వయిరీ రూమ్ ఉద్యోగాల్లో అంధులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఉచిత ప్రయాణం కారణంగా మహిళలు వికలాంగులకు కేటాయించిన సీట్లలో సైతం కూర్చుంటున్నారనేది తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులు 6లో

# అండగా నిలిచి అధికారంలోకి తెచ్చినా కృతజ్ఞత లేదు

## - ప్రజలకు మేలు కోసమే పుట్టింటికి వచ్చానన్న షర్మిల



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** తాను ఏపీ ప్రజలకు మేలు చేయడం కోసమే తన పుట్టింటికి వచ్చానని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. తిరుపతి జిల్లాలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు పల్లం రాజు, రఘువీరా రెడ్డి, కొప్పుల రాజు, గిడుగు రుద్రరాజు ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు వైసీపీని తన భుజాలపై వేసుకుని పాదయాత్ర చేశానని.. అండగా నిలబడి అధికారంలోకి తెచ్చినా, ఈ రోజు కనీసం కృతజ్ఞత లేదని అన్నారు. తన మీద, తన వ్యక్తిగత జీవితం మీద వైసీపీ నేతలు నానా రకాలుగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. అయినా, ఈ వైఎస్సార్ బిడ్డ భయపడేది కాదని పులి కడుపున పులే పుడుతుందని, తన ఒంట్లో ఉన్నది వైఎస్ రక్తం అని పునరుద్ఘాటించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందని పోలవరం, ప్రత్యేక హెూదా, రాజధాని వచ్చి ప్రజలకు మేలు కలగాలనే తాను ఇక్కడికి వచ్చినట్లు స్పష్టం చేశారు. తన గుండెల్లో నిజాయితీ ఉందని ఎవరు ఎన్ని రకాల నిందలు వేసినా పర్వాలేదని అన్నారు. 6లో

## హైదరాబాద్‌లో హడలెత్తిస్తున్న
# ఇంటి అద్దెలు

### - టెనెంట్‌లకు పట్టపగలే చుక్కలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం పట్టణాల్లో ఇంటి అద్దెలు కోవిడ్ కు ముందు కోవిడ్ తర్వాత అన్నట్లుగా విభజించి చూస్తే అప్పటికీ ఇప్పటికీ అస్సలు సంబంధమే లేదన్నట్లుగా పరిస్థితి ఉందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇక హైదరాబాద్ లో కూడా ఈ విషయంలో తగ్గేదేలే అన్నట్లుగా అద్దెలు పట్టపగలే చుక్కలు 6లో

## బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తిన
# ప్రొఫెసర్ కోదండరాం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ విపక్షం బీఆర్ఎస్ పార్టీపై టీజేఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ధ్వజమెత్తారు. ఓ బాధ్యత గల ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వకుండా, శాపనార్థాలు పెట్టడం సమంజసం 6లో

# ప్రమాణ స్వీకారానికి సిద్ధమైన కేసీఆర్

## - డేట్ ఫిక్స్, అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఫిబ్రవరి 1న గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు శనివారం ఆయన లేఖ రాశారు. డిసెంబరు 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడగా అదే నెల 9న కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో అధిక శాతం ప్రమాణ స్వీకారం చేశారు. అయితే అంతకు ముందు రోజే తన ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ప్రమాదవశాత్తు కాలు జారిపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన ఎడమ కాలు తుంటి ఎముక విరగడంతో హాస్పిటల్‌లో చేరారు. ఆ తర్వాత ఆయన కాలుకి సర్జరీ జరగ్గా ఆ సమయంలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. తాజాగా ఆయన కోలుకొని రాజకీయ కార్యక్రమాల్లో 6లో

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం

## - నెల్లూరులో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపడతామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు రూ.3 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరులో ఆదివారం నిర్వహించిన 'రా.. కదలిరా' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ అబద్ధాలతో ప్రజలను నమ్మించి మరోసారి అధికారంలోకి రావాలని ఆరాటపడుతున్నారని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదన్న ఆయన వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ బాధితులేనని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనలో ప్రభుత్వం విఫలమైందని ఎంపీ గల్లా జయదేవ్ కు చెందిన అమర్ రాజా బ్యాటరీస్ పరిశ్రమను ఏపీ నుంచి వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. గల్లా కుటుంబం రాజకీయాలే వద్దనే పరిస్థితికి తెచ్చారని విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని.. వారి బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నారు.

### రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతా

ఈ రాష్ట్రాన్ని, తెలుగువారిని ప్రపంచంలో నెం.1 స్థానంలో నిలబెట్టే 6లో

## మంథనిలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి.

### విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్ విజ్ఞప్తి.



మంథని( ప్రశ్న న్యూస్ ) ఎంతో చరిత్ర గల మంథనిలో కేవలం డిగ్రీ కాలేజ్ మాత్రమే ఉంది ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత విద్య లేక దూరమవుతున్నారు ఉన్నత విద్య లేకపోవడంతో ఆర్థిక పరిస్థితుల కారణంగా డిగ్రీ వరకే చదువులు చదువుకొని పై చదువులకు దూరప్రాంతాలకు వెళ్లలేక మధ్యలోనే చదువును ఆపి వేస్తున్నారు వేదాలకు నిలయమైన, సరస్వతి కి కేంద్రమైన మంథనిలో పీజీ కళాశాల లేకపోవడంచాలా బాధాకరం ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మంథనిలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థి నాయకులు శ్రీధర్ బాబును కోరినారు

## జిల్లాగా మంథనిని ఏర్పాటు చేయాలి బెజ్జంకి డిగంబర్ మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి.

మంథని( ప్రశ్న న్యూస్ ) రాజకీయంగా ఆధ్యాత్మికంగా కేంద్రమైన మంథని నిజిల్లా చేయడంలో గత ప్రభుత్వం విఫలమైంది దేశానికి ప్రధానమంత్రిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు శ్రీపాదరావు లాంటి స్పీకర్ గా అందించిన గొప్ప చరిత్ర మంథని కి ఉంది అంతేకాకుండా కాళేశ్వరం లాంటి దేవాలయాలతో పాటు పేరొందిన తెలంగాణకే తలమానికమైన అతిపెద్ద కాళేశ్వరం ప్రాజెక్టు మంథని నియోజకవర్గంలో ఉంది అటవీ సంపద ఖనిజ సంపద భూ సంపద, రాజకీయ చరిత్ర గల మంథనిని జిల్లా కేంద్రం చేయాల్సిన అవసరం ఉన్నది మంథని ప్రాంతానికి చెందిన రాష్ట్రంలో కీలకమైన పదవిలో ఉన్న శ్రీధర్ బాబు ఈసారైనా మంథని ని జిల్లాగా ఏర్పాటు చేయాలని విద్యార్థి నాయకులు బెజ్జంకి డిగంబర్ విజ్ఞప్తి చేశారు.

## పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్. కొండ శంకర్‌కు కేటాయించాలి



మంథని (ప్రశ్నన్యూస్ ) మంథని ఎంపీపీ కొండ శంకర్. రాబోయే లోకసభ ఎన్నికలలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ మంథని ఎంపీపీ కొండా శంకర్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసినారు 31 సంవత్సరాలుగా రాజకీయరంగంలో వివిధ స్థాయిలలో సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు కావడంతో ఎస్సీ మాల కులంకు చెందిన నాకు పెద్దపల్లి పార్లమెంటు టిక్కెట్ ఇప్పించవలసిందిగా శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు

## డా బీ అర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దండ కార్యక్రమం



నాచారం (ప్రశ్న న్యూస్) నాచారం డివిజన్ లోని ఎర్రకుంట లో మహనీయులు డా బీ అర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్రామ్ 164వా ఆదివారం దండ కార్యక్రమం విజయవంతం గా జరగింది. ఈ కార్యక్రమం లో జంగం అశోక్, శంకర్,గద్ద క్రాంతి కిషోర్,ఇలెని మహేష్,సుమన్,భాస్కర్ తదితరాలు పాల్గొన్నారు.

## గోపినగర్ కాలనీ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి వినతిపత్రం సమర్పించిన కాలనీ వాసులు
- గోపినగర్ కాలనీ లో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ కాలనీ లో గల పలు సమస్యలు చేపట్టవల్సిన అభివృద్ధి పనుల పై కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ కాలనీ లో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, గోపినగర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియచేసారు, త్వరలోనే కాలనీలో పర్యటిస్తామని,నా దృష్టికి గాని,కార్పొరేటర్ దృష్టికి గాని తీసుకువచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరించి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు స్వచ్ఛమైన,వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో నందు గౌడ్, నర్సింగ్ రావు,నాగి రెడ్డి,షాకీర్ గౌతమ్, రవి కిరణ్, ఆనంద్ కుమార్ గౌడ్, శ్రీకాంత్, అర్జున్ రెడ్డి, సుధాకర్ , సురేష్, శివ, చిన్న కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామంలో ముగిసిన హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన మ్యూజిక్ ఫెస్టివల్ 2024

### - 500 మందికి పైగా పాల్గొన్న సంగీత విద్వాంసులు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహించిన హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన మ్యూజిక్ ఫెస్టివల్ 2024, 9వ ఎడిషన్ ఈరోజు జంట నగరాలలో ఉన్న కర్ణాటక సంగీత కళాకారుల గళార్చనతో ఘనంగా ముగిసింది.ఉదయం శిల్పారామంలోని ఎత్నిక్ హాల్‌లో 500 మందికి పైగా సంగీత విద్వాంసులు కలిసి త్యాగరాజ స్వామి రచించిన ఘన రాగ



పంచరత్న కృతులను,గాత్రం,వేణువు,వీణ,వయోలిన్,మృదంగం, ఘటం,మోర్సింగ్ వంటి వాద్య సహకారంతో కీర్తిస్తూ మనసులను రంజింప చేసి, హృదయంలో ప్రతిధ్వనింపచేసే రీతిగా మరువలేని అనుభూతిని అందించారు.పంచరత్న సేవకు ముందుగా, తెల్లవారుఝామున సంగీత విద్యార్థులు,పిల్లలు, పెద్దలు త్యాగరాజ కీర్తనలను ఆలపిస్తూ,నగర సంకీర్తన చేస్తూ,ఉంచవృత్తి సంప్రదాయంలో సీతారామలక్ష్మణ సమేత హనుమంతుల విగ్రహాలను ఊరేగించారు.పంచరత్న గోష్టి గానము జరుగుతుండగా,పురోహితులు ఉత్సవ విగ్రహాలకు త్యాగరాజ స్వామికి అభిషేకం చేసారు.పంచరత్న సేవ ప్రారంభించే ముందు, సంస్కృతి ఫౌండేషన్ సభ్యులు, ప్రముఖ సంగీత విద్వాంసులు, గురువు స్వరకర్త - కళారత్న విద్వాన్ మోదుమూడి సుధాకర్ కు సత్కారం చేసారు.సీనియర్ వయోలిన్ విద్వాంసులు అన్నవరపు రామస్వామి, మృదంగ విద్వాన్ డాక్టర్ యెల్లా వెంకటేశ్వరరావు, మొదలగువారు సత్కరించారు. కర్ణాటక సంగీత వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతున్నందుకు గాను,అనేక మంది కళాకారులకు శిక్షణ ఇవ్వడంలో అతను చేసిన అపారమైన కృషిని అభినందిస్తూ, కొనియాడారు.హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన సంగీతోత్సవం చివరి రోజు సాయంత్రం యాంఫిథియేటర్‌లో గురుకులం విద్యార్థులచే, వయోలిన్, గాత్ర కచేరీతో వీనులవిందుగా కార్యక్రమం ప్రారంభమైంది.విద్వాన్ కళారత్న మోదుమూడి సుధాకర్ 2024 యొక్క ఆఖరి కచేరీని తన గాత్రంతో భక్తి పారవశ్యంలో ఓలలాడించి రసికులను మంత్రముగ్ధులను చేసి త్యాగరాజ స్వామికి గళార్చన చేశారు. సంగీతాభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి కళాకారులను ప్రోత్సాహించారు.వయోలిన్ పై విదుషి శివాని, మృదంగం పై విద్వాన్ పారుపల్లి ఫాల్గుణ్,ఆరంగి శ్రీనివాస రావు, విద్వాన్ ఫణి భూషణ్ ,ఘటం పై వాద్య సహకారాన్ని అందించారు.హృదయ లోతులలో అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు మిగులుస్తూ 9వ హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన సంగీతోత్సవం చిరస్మరణీయంగా ముగిసింది.

## నూతన గ్రామ పంచాయతీలను ప్రారంభించి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డిని సన్మానించిన

### - ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని ఆదివారం నాడు నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి వై మాందాపూర్ ,అంసానుపల్లి, జలాల్పూర్ గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీలను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే కు వై మాదాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు తదుపరి నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కొబ్బరికాయ కొట్టి రిబ్బను కట్ చేసిన సునీత లక్ష్మారెడ్డి, మదన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినుండి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికై పాటుపడు తూనా ఏకైక బిఆర్ఎస్ ప్రభుత్వం గత కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీలు కార్యాలయాలు అంటేనే భయంకరంగా ఉండేవీ గ్రామపంచాయతీ కార్యాలయం లోకి రావడానికి గ్రామ ప్రజలు భయానికి గురయ్యావారు కానీ ఇప్పుడు మన మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు



గ్రామ పంచాయతీని గుర్తించి నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలకు శ్రీకారం చుట్టారు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ దేనే అని నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునిత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వై మాందాపూర్ గ్రామ సర్పంచ్ ని అభినందించి పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ , మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ , కొల్చారం మండలం యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు , మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజా గౌడ్ , ఆయా గ్రామాల సర్పంచులు మాధవి శ్రీశైలం , చలం ఝాన్సీ యాదగిరి, శ్రీనివాస్, ఉమా రాజా గౌడ్ , గోదావరి వెంకట రాములు , పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, ఎంపీడీవో గణేష్ రెడ్డి , పి ఆర్, ఏ ఈ ఇర్ఫాన్, ఏపీఓ మైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# రోజ్ గోల్డ్ బ్యూటీ పార్లర్ పేరుతో మూడు కోట్ల ఘరానా మోసం

**అంతా మంగళ సూత్రాలు, అప్పులు చేసి నడిపిస్తున్న బాధితులు పరారీలో భార్యాభర్తలు షేక్ స్మైల్, సమీనా (ప్రియాంక)**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )రోజ్ గోల్డ్ బ్యూటీ పార్లర్ సమస్త పేరుతో మూడు కోట్లు బురిడీ కొట్టించి మోసం చేసిన సంఘటన మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలతో పాటు జోగిపేట్, నారాయణఖేడ్, పటాన్చెరు, పాపన్నపేట, టేక్మాల్, పెద్ద శంకరంపేట, సూరారం, గాజులరామారం, తూప్రాన్, మంబోజి పల్లి, కొల్చారం, కౌడిపల్లి, నర్సాపూర్, చిన్న శంకరంపేట, చేగుంట, నిజామాబాద్, దుబ్బాక తో పాటు పలు మండలాల్లో మూడు కోట్ల రూపాయలతో బురిడీ కొట్టించిన సంఘటన శనివారం వెలుగు చూసింది. ఒక్కో సెంటర్ కి మూడు లక్షల నుంచి 3 లక్షల 20వేల వరకు అడ్వాన్స్ తీసుకొని బ్యూటీ పార్లర్ నడిపించారు. మొత్తం 100కు పైగా సెంటర్లు ఓపెన్ చేసి మూడు కోట్లతో ఉడాయించారు. గతంలో కూడా కామారెడ్డిలో చిట్ఫండ్ సమస్త పేరుతో 200 కోట్లు బురిడీ కొట్టించిన సంఘటన వెలుగు చూసింది. కొంతకాలం కనిపించకుండా తిరిగి కనిపించకపోగా మళ్లీ సంవత్సరం క్రితం రోజ్ గోల్డ్ బ్యూటీ పార్లర్ పేరుతో గ్రామీణ పేదలను బురిడీ కొట్టించారు. సెంటర్ కి 35, జీతం చొప్పున ఇస్తూ షాపుకు కావలసిన కాస్మోటిక్ సామాగ్రి కూడా కంపెనీ ఇస్తుందని నమ్మబలికి జీతాలు అడిగేసరికి చివరికి చేతులెత్తేశారు. మొదట్లో పెట్టినవారికి రెండు మూడు నెలలు జీతం వేసినప్పటికీ తర్వాత నుంచి జీతం రాకపోవడంతో యాజమాన్యం వినియోగదారులు ప్రశ్నించారు. దీంతో గడువు పెడుతూ రేపు మాకు అంటూ కాలం వెళ్ళదీసారే తప్ప జీతం వేయకపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు హైదరాబాదులోని ప్రగతి నగర్ ఆఫీస్ కి వెళ్లారు. దీంతో అక్కడ తాళం వేసి ఉండడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చాయి. బాధితులు భయాందోళనకు గురై గత నెల డిసెంబర్లో బాచుపల్లి పోలీస్ స్టేషన్ వద్ద బాధితులు ఫిర్యాదు చేస్తామని పోలీస్ స్టేషన్ కు రాగా బ్యూటీ పార్లర్ యజమాని సమీనా (ప్రియాంక) డబ్బులు చెల్లించటానికి గడువు కావాలని నెల రోజులు గడువు తీసుకుంది. దీంతో బాధితులు గడువు కాలం వరకు వేచి చూసి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో మళ్లీ ఆఫీసుకు వెళ్లి చూడగా తాళం ఉంది. చెల్లి ప్రియాంక భర్త ఇస్మాయిల్ పరారీలో ఉన్న విషయం తెలుసుకున్న బాధితులు అనుమానం వచ్చిన బాధితులు రాత్రంతా రెండు రోజులపాటు వెతికి బ్యూటీ పార్లర్ యజమాని సమీనా అక్క దేవకి (జెస్సికా)ను హాస్టల్ వద్ద పట్టుకొని నిలదీసి బాచుపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాత్రి అప్పగించారు. వందమంది బాధితులు కలిసి బాచుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

### పుస్తెలతాడు తాకట్టు పెట్టి పెట్టుకున్న మంజుల, కామారెడ్డి:

నా పుస్తెలతాడు తాకట్టు పెట్టి షాపు పెట్టుకుంటే బాగుపడతానేమో అని అనుకున్న, ఒక నెల నే జీతం ఇచ్చి మిగతాది మోసం చేసి వెళ్లిపోయారు. నా బతుకు ఎట్లా నాకు చావే దిక్కు.

మూడు గుంటలు అమ్మి పెట్టిన: యాదగిరి, చిన్న ఘనపూర్:

బ్రతుకుతెరువు కోసం బాగుంటుందని మూడు గంటలు అమ్మి బ్యూటీ పార్లర్ పెట్టుకున్నాను. కానీ నాకు సామాను కూడా ఇవ్వకుండానే ఎత్తేశారు. పాల వ్యాపారం చేసుకుంటూ బతుకుతా. దీంతోనే నా పెళ్ళాం పిల్లలను పోషిస్తూ బతికేవాన్ని.

### అప్పు తెచ్చి పెట్టిన: సుష్మ సూరారం

15 లక్షలు అప్పు తెచ్చి ఐదు షాపులు పెట్టిన. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా రాలేదు. ఐదు షాపులు పెట్టిన నెలకు 10వేల మిత్తి, షట్టర్ కిరాయి 50వేలు నెలకు 60వేలు కిరాయిలు ఫోను చేసిన 15 లక్షల అప్పే మిగిలింది. ఇంట్లో డబ్బుల కోసం కుటుంబంలో గొడవలు అవుతున్నాయి. ఇక మా బతుకులు అగమ్య గోచలం అయ్యాయి.

### ఆరు లక్షలు మోసపోయా: కీర్తి, సంగారెడ్డి

బ్యూటీ పార్లర్ పెట్టి జీవనోపాధి దొరుకుతుందన్న ఆశతో 6 లక్షలు పెట్టి రెండు బ్రాంచ్లు ఓపెన్ చేశాం.

పెట్టి నెల రోజులకే జీతం ఇవ్వకుండానే చేతులెత్తేశారు. తెచ్చిన అప్పు, షట్టర్ల కిరాయి పెరిగిపోయింది.

### బంగారం అమ్మేసి పెట్టాను: రచన, మెదక్:

ఉన్న బంగారం మొత్తం అమ్మేసి నాలుగు బ్యూటీ పార్లర్ సెంటర్లు పెట్టాను. బ్యూటీ పార్లర్ తో జీవనోపాధి పొందాలన్న ఆశతో 12 లక్షలతో నాలుగు సెంటర్లు ఓపెన్ చేశాను. రెండు సెంటర్లకు మూడు నెలల జీతం లక్ష రూపాయలు రాగా మరో రెండు సెంటర్ల జీతం మొత్తానికే ఇవ్వలేదు. జీతం ఇవ్వడం లేదని బ్యూటీ పార్లర్ యజమానికి ఫోన్ చేస్తే గడువు చెబుతూ చివరకు చేతులెత్తేసి పరారీలో ఉన్నారు. చివరకు నా బతుకు ఆగమైపోయింది.

## ఈ చిన్న దీవిని కొనుక్కుంటారా..?

# రూ.1,800 కోట్లే





ఓ దీవి అమ్మకానికి వచ్చింది. పూర్తి ప్రైవేటు వ్యక్తుల యాజమాన్యం నిర్వహణలో ఉన్న దీని ధర 218 మిలియన్ డాలర్లు. అంటే రూ.1,800 కోట్లు. ఫ్లోరిడా పామ్ బీచ్ కంట్రీలో ఉంది. చెప్పిన రేటు రూ.1,800 కోట్లు చెల్లిస్తే ఫ్లోరిడాలోనే అత్యంత ఖరీదైన రియల్ ఎస్టేట్ డీల్ అవుతుంది. 2021లో రియల్ ఎస్టేట్ డెవలపర్ టాడ్ మైకేల్ గ్లాసర్ 85 మిలియన్ డాలర్లు వెచ్చించి దీన్ని కొనుగోలు చేశారు. ఇప్పుడు దీనికి మూడు రెట్లు ధర చెబుతున్నారు. 10 టార్పన్ ఐజిల్ అనే పేరు పెట్టారు. ఇందులో కొత్తగా 9,000 చదరపు అడుగుల పరిధిలో ఇంటిని కూడా నిర్మించారు. ఇంకా గెస్ట్ హౌస్, టెన్నిస్ కోర్ట్, ఇతర క్రీడా సదుపాయాలు కూడా ఉన్నాయి. ఈ దీవి 21,000 చదరపు అడుగుల పరిధిలో విస్తరించింది. 98 అడుగులు స్విమ్మింగ్ పూల్ సైతం ఉంది.

## ప్రపంచంలోనే ఎత్తయిన

# రైల్వే తీగల వంతెన..

**- వంతెన పొడవు ముప్పావు కిలోమీటరు - తుది పనుల్లో ప్రాజెక్టు నిర్మాణం**
**- ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు పొడవు - భారీ గాలులు వచ్చినా ఏమీ కాని నిరోధకత**

మన దేశ నిర్మాణ రంగంలో మరో అద్భుతం వచ్చి చేరనుంది. జమ్మూ అండ్ కశ్మీర్ ప్రాంతంలోని కాట్రా, బనిహాల్ మధ్య 111 కిలోమీటర్ల మార్గంలో ఈ ప్రాజెక్టు నిర్మితమవుతోంది. పనులు తుది దశకు చేరుకున్నాయి. చీనాబ్ నదిపై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు చాలా విశిష్టతలు ఉన్నాయి. గంటకు 213 మైళ్ల వేగంతో వీచే గాలులను నిరోధించి తట్టుకోగల సామర్థ్యంతో దీన్ని నిర్మించారు. ఈ తీగల రైలు వంతెనపై100 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించొచ్చు. గాలుల వేగం 90 కిలోమీటర్లు దాటిన సందర్భాల్లో రైళ్లను నిలిపివేస్తారు. కేబుల్ ఆధారిత వంతెన మధ్య భాగం నది ఉపరితలం నుంచి 331 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే కశ్మీర్ వ్యాలీ మొత్తం రైల్వే నెట్ వర్క్ తో అనుసంధానం అవుతుంది. వంతెన పొడవు 725.5 మీటర్లు. 2003లో అనుమతులు రాగా, 2004లో నిర్మాణం ప్రారంభమైంది. మొత్తానికి దీని నిర్మాణాన్ని ముగింపుదశకు






తీసుకొచ్చారు. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే బ్రిడ్జి ఇదేనట. ప్యారిస్ లోని ఈఫిల్ టవర్ కంటే ఈ వంతెన పొడవు 35 మీటర్లు అధికం. పర్వత ప్రాంతాల నడుమ ఎత్తయిన ప్రదేశంలో ఇది ఉంది. పనులు తుది దశకు చేరుకోగా, మరో రెండు నెలల్లో ప్రారంభం కానుంది. 47 సెగ్మెంట్లకుగాను 41 పూర్తియినట్టు, మిగిలినవి ఏప్రిల్ చివరికి లేదంటే మే నెల మొదట్లో పూర్తవుతాయని ఓ అధికారి తెలిపారు.

## యాదాద్రిలాగే బాసర కూడా

# కృష్ణశిలాశోభితం

**ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి ఐకేరెడ్డి**



బాసర ఆలయం మహిమాన్విత క్షేత్రంగా రూపుదిద్దుకోబోతోంది. ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ జరిగింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూమిపూజ చేశారు. రూ.150 కోట్ల నిధులతో బాసరను అద్భుత ఆలయంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందించారు.బాసర! జ్ఞానసరస్వతీ అమ్మవారు కొలువైన పుణ్యక్షేత్రం! దేశంలో రెండే రెండు జ్ఞాన సరస్వతి ఆలయాలు ఉన్నాయి. అందులో ఒకటి జమ్మూలో ఉంటే, రెండో ఆలయం తెలంగాణలోని బాసరలో కొలువై ఉంది. జ్ఞాన సరస్వతీ అమ్మవారు-మహాలక్ష్మి, మహాకాళి సమేతులై కొలువు తీరి ఉన్నారిక్కడ. వేద వ్యాసుడు ఈ క్షేత్రాన్ని స్థాపించాడని స్థలపురాణం చెబుతోంది. ఆ తర్వాత కాలంలో ఆలయం నిర్మితమైందని చరిత్ర చెబుతోంది. పుణ్యగోదావరి తీరాన ప్రశాంతమైన వాతావరణంలో ఈ కోవెల అలరారుతోంది. ఈ ఆలయంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే బాగా చదువుతారని జనం నమ్మకం. జ్ఞానప్రసూనాంబ చేతిలో ఉన్న అఖండజ్యోతికి నూనె సమర్పించడానికి భక్తులు ఆసక్తి చూపిస్తారు. బాసర క్షేత్రానికి నిత్యం పదివేలకు తగ్గకుండా భక్తులు వస్తుంటారు. ప్రతిరోజు అక్షర శ్రీకార పూజలు వందల సంఖ్యలో అవుతుంటాయి. యేటా శరన్నవరాత్రులు కన్నుల పండువగా జరుగుతుంటాయి. ఈ పరిస్థితుల్లో భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపర్చడంతో పాటు ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టింది ప్రభుత్వం రాష్ట్రంలోని ఆలయాలను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్.. నిర్మల్ జిల్లాలోని బాసర ఆలయాన్ని కూడా దివ్యక్షేత్రంగా పునర్నిర్మించడానికి నడుం బిగించారు. సీఎం ఆదేశాల మేరకు బాసర ఆలయ పునర్నిర్మాణ పనులకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూమిపూజ చేశారు. అంతకు ముందు ఆలయంలో శ్రీ పీఠం నాచగిరి మధుసూదనంద సరస్వతీ స్వామి సమక్షంలో వివిధ పూజలు చేశారు. బాసర ఆలయ పునర్నిర్మాణానికి సీఎం కేసీఆర్ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే రూ.8 కోట్ల వ్యయంతో 50 ఏసీ గదులను నిర్మించారు. వాటికి ఆన్ లైన్‌లో బుకింగ్ సదుపాయం కల్పించారు. శృంగేరీ పీఠం సూచనల ప్రకారం గర్భగుడి, నాలుగు రాజగోపురాలు, కోనేరు, మాడవీధులన్నీ పునర్నిర్మిస్తారు. యాదాద్రి ఆలయం తరహాలోనే బాసరలో కూడా పూర్తిగా కృష్ణశిలలనే ఉపయోగిస్తారు. గోదావరి దగ్గర భక్తుల పుణ్యస్నానాల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. మొత్తం రూ.150 కోట్లు ఖర్చుపెట్టి యాదాద్రి తరహాలో బాసరను అద్భుతంగా తీర్చిదిద్దుతామని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. బాసర క్షేత్రానికి తెలంగాణతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల నుంచి ప్రతీ రోజు భక్తులు వస్తుంటారు. ప్రస్తుతం బాసర వరకు రైల్వే లైన్ ఉంది. తాజాగా ఫకీరాబాద్-భైంసా వరకు నేషనల్ హైవే కూడా మంజూరైంది. ఈ హైవే కూడా అందుబాటులోకి వస్తే, భక్తులు మరింత సులభంగా బాసర చేరుకోవచ్చు. మొత్తమ్మీద మరో వెయ్యి ఏళ్లు అయినా చెక్కు చెదరకుండా బాసరను అత్యద్భుతంగా తీర్చిదిద్దడానికి సీఎం కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారు. మాస్టర్ ప్లాన్‌ను సీఎం కేసీఆర్ వద్దకు తీసుకెళ్తామని, ఆమోదం పొందగానే 15 రోజుల్లో టెండర్లు పిలిచి వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామన్నారు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి. మొదటి విడతలో రూ.100 కోట్లతో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఇప్పటికే రూ. 50 కోట్ల నిధుల్లో రూ.8 కోట్లతో ఆలయ అతిథి గృహాలను నిర్మించినట్టు చెప్పారు. ప్రస్తుతం రూ.42 కోట్లు అందుబాటులో ఉండగా, మరో రూ.50 కోట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు.

ఆలయ అధికారులు, అర్చకులు, ఇంజినీర్లతో కలిసి మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించి అభివృద్ధి పనులపై చర్చించారు.

### 'భారత్ చిట్టచివరి దుకాణం' ఏదో తెలుసా? ఎందుకీ పేరు?



సాధారణంగా చాలా విషయాల్లో.. మొదటిదానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో చిట్ట చివరి దానికీ అంతే ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా ప్రాంతాల విషయంలో ఇది కనిపిస్తూ ఉంటుంది. ఇప్పుడు చెప్పుకోబోయే ఈ దుకాణం కూడా అంతే ప్రత్యేకమైనది. చిత్రంలోని కొట్టు పేరు భారత్ చిట్టచివరి దుకాణం (హిందుస్థాన్ కీ అంతిమ్ దుకాణ్). పేరేంటి అలా ఉంది అనుకుంటున్నారా? పేరులోనే ఉంది కథంతా. ఏంటంటే.. ఈ షాప్ భారత్, చైనా సరిహద్దు ప్రాంతంలోని భారత్ భూభాగమైన ఉత్తరాఖండ్‌లోని... చమోలీ జిల్లాలో ఉంది. ఇదో టీ స్టాల్. దీన్ని చందేర్ సింగ్ బద్వాల్ అనే వ్యాపారి నడుపుతున్నాడు. ఆ గ్రామంలో మొట్ట మొదటి టీ షాపు ఇదే. 25 ఏళ్ల కిందట దీన్ని ప్రారంభించారట. చిన్న షాపే. కానీ 3,118 మీటర్ల (10,229 అడుగులు) ఎత్తులో ఉంది. హిమాలయాల చెంత ఉన్న ఈ షాపు నుంచి చూస్తే అద్భుతమైన మంచు శిఖరాలు కనిపిస్తాయి. చైనా సరిహద్దుకి కొన్ని మీటర్ల దూరంలోనే ఈ షాపు ఉండటం విశేషం. అందుకే ఇక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బద్వాల్ గారి టీ స్టాల్‌లో ఓ కప్పు చాయ్ కొట్టడంతో పాటు.. ఆ కొట్టు ముందర నిలబడి ఓ సెల్ఫీ కూడా దిగుతారు.

## పప్పు వండడానికి ముందు నీళ్లలో నానబెట్టమని చెబుతుంది ఆయుర్వేదం, ఎందుకు?

**- ప్రోటీన్ కోసం పప్పు తినేవాళ్లు ఎంతోమంది. వారి కోసమే ఈ కథనం.**



శాకాహారులు, మాంసాహారులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తినే ఆహారం పప్పు. కందిపప్పు, పెసరపప్పు సెనగపప్పు ఇలా అన్ని రకాల పప్పులతో రకరకాల ఆహార పదార్థాలు, కూరలు వండుకునే వాళ్ళు ఎంతోమంది. పప్పును ఉడకబెట్టి, పోపు వేసి చేసే వంటకం ప్రతి ఇంట్లో సాధారణంగా కనిపిస్తూనే ఉంటుంది. ప్రోటీన్ కోసం ఇలా పప్పును తినేవాళ్లు ఎంతోమంది. మాంసాహారులకు చికెన్ నుంచి ప్రోటీన్ అధికంగా అందుతుంది. శాకాహారులకు మాత్రం పప్పే ప్రధాన ఆధారం. అయితే ఇప్పుడు పప్పును కుక్కర్లో పెట్టి ఉడికించి వెంటనే వండేస్తున్నారు. కానీ ప్రాచీన కాలంలో కుక్కర్లు లాంటివి ఉండేవి కాదు. అప్పుడు గంటల తరబడి పప్పును నీళ్లలో నానబెట్టి, ఆ తర్వాత ఉడికించి ఉండేవాళ్ళు. అయితే అప్పటి సాంప్రదాయ వంట ఉత్తమమైనది. పోషకాహార నిపుణులు కుక్కర్లో ఉడకబెట్టడానికి ముందు పప్పును కనీసం రెండు నుంచి మూడు గంటలు నీళ్లలో నానబెట్టడం మంచిదని సూచిస్తున్నారు.

### ఎందుకు నానబెట్టాలి?

కుక్కర్లో ఉడికిస్తే సరిపోతుంది కదా పప్పును ఎందుకు ముందుగా నీళ్లలో నానబెట్టాలి? అనే సందేహం మీకు వచ్చే ఉంటుంది. పప్పును ముందుగా నానబెట్టడం వల్ల వండిన తర్వాత ఆ వంటకానికి మృదుత్వం, అధిక రుచి వస్తుంది. అంతేకాదు వంట సమయం కూడా తగ్గుతుంది. ఆయుర్వేదం ప్రకారం పప్పును ముందుగా నీళ్లలో నానబెట్టడం వల్ల అందులో ఉండే ఫైటిక్ ఆసిడ్లు, టానిన్ల శాతం తగ్గుతుంది. ఈ ఫైటిక్ ఆసిడ్లు, టానిన్లు ఉంటే పప్పు తిన్నాక మన శరీరం పోషకాలను గ్రహించడాన్ని అడ్డుకుంటాయి. అలాగే కడుపు ఉబ్బరాన్ని కలిగిస్తాయి. కాబట్టి నీళ్లలో నానబెట్టి పప్పు వండడం వల్ల అలాంటి సమస్యలు రావు. ముఖ్యంగా నీళ్లలో నానబెట్టని పప్పును తినే వారిలో చాలామందికి పొట్ట అసౌకర్యంగా ఉండడం లేదా బరువు పెరగడం వంటివి జరుగుతాయి. కాబట్టి నీళ్లలో నానబెట్టి పప్పును వండితే ఇలాంటి సమస్యలు రావు. అంతేకాదు పప్పులు ముందుగా నీళ్లలో నానబెట్టడం వల్ల వాటిలోని ఆమ్ల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఆయుర్వేదం ప్రకారం పప్పు... నీళ్లలో నానితే వాటికి జీవం వస్తుందని అంటారు. శరీరానికి పప్పు అందించే ఆరోగ్య గుణాలు పెరుగుతాయి. జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఈ నానబెట్టిన పప్పులు ఎంతో సహాయపడతాయి. నీళ్లలో పప్పును నానబెట్టడం వల్ల అమైలేస్ ప్రేరేపించడంలో సహాయపడుతుంది. వీటిలో ఉండే సంక్లిష్ట పిండిని పదార్థాలను విచ్ఛిన్నం అయ్యేలా చేస్తాయి. దీనివల్ల శరీరం ఆ పప్పును సులభంగా జీర్ణం చేసుకుంటుంది. పోషకాలను శరీరం గ్రహించేలా చేయడానికి, జీర్ణక్రియ మృదువుగా జరిగేలా చూసుకోవడానికి పప్పులను నీళ్లలో నానబెట్టి ఆ తర్వాతే ఉడకబెట్టడం మంచిది. గమనిక: పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి.. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ ఆర్టికల్‌లో పేర్కొన్న అంశాలకు ఎటువంటి బాధ్యత వహించవని గమనించగలరు.

## సూర్యాస్తమయం వేళ

# ఇలా చేస్తే అదృష్టం మీ వెంటే!



ప్రతి పనిలో ఆటంకాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వాటి నుంచి విముక్తి పొందడానికి తోడ్పడే పరిహారాలు శాస్త్రాల్లో చాలా ఉన్నాయి. వీటిని అనుసరించి దేవతల అనుగ్రహం పొందవచ్చు.కొంత మంది ఎంత కష్టపడి పనిచేసినా.. అనుకున్నది సాధించలేరు. అలా జరగడానికి కారణం.. మనం నివసించే చోట లేదా, పనిచేసే చోట వాస్తు సరిలేకపోవడం కూడా కావచ్చు. కాబట్టి అపజయాలు ఎదురవుతున్నపుడు ఒకసారి వాస్తు ఎలా ఉందో చూసుకోవడం అవసరమే. అలాగే పరిహారాలు కూడా చేసుకోవడం మంచిదే. సూర్యాస్తమయం సమయంలో ఈ పరిహారాలు చేస్తే ధనవంతులయ్యే అవకాశం ఉంటుందని పండితులు చెబుతున్నారు. లక్ష్మీ కటాక్షం కలగాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారు. కుటుంబం లో సుఖసంతోషాల కోసమే అందరూ శ్రమిస్తారు. అందుకోసమే కష్టపడి పనిచేస్తారు. కొంత మందికి గ్రహచారం సరిగా లేక అదృష్టం కలిసి రాదు కొందరికి, మరి కొందరికి వాస్తు సరిగా లేక నష్టం జరుగుతుంది. ప్రతి పనిలో ఆటంకాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వాటి నుంచి విముక్తి పొందడానికి తోడ్పడే పరిహారాలు శాస్త్రాల్లో చాలా ఉన్నాయి. వీటిని అనుసరించి దేవతల అనుగ్రహం పొందవచ్చు. హిందు ధర్మంలో ఉదయ సంధ్య, సాయం సంధ్యలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. ఈ సమయాలను ప్రదోశ వేళలు అంటారు. ఈ సమయంలో చేసే శుభకార్యాలు లక్ష్మీ కటాక్షానికి కారణం అవుతాయని చెబుతారు. సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాల్లో తప్పకుండా సూర్య నమస్కారం చేసుకోవాలి. ఇది సాకారత్మక శక్తి ప్రసారానికి దోహదం చేస్తుంది. సాయం సమయంలో చేసే పూజ కు చాలా మహత్తు ఉంటుంది. సాయం సమయంలో ఇంట్లోని పూజా మందిరంలో, తులసి ముందు దీపం వెలిగించాలి. సూర్యాస్తమయ సమయంలో అంటే సాయం సంధ్య వేళ ఇంట్లో దీపం వెలిగించి వెలుగును ఇంట్లోకి ఆహ్వానించాలి. ఇంట్లోకి చీకటి ప్రవేశించకుండా జాగ్రత్త పడాలి. చీకటి నెగెటివ్ ఎనర్జీకి ఆలవాలంగా ఉంటుంది. ఒకసారి నెగెటివిటీ ఇంట్లో ప్రవేశిస్తే కష్టాల పరంపర మొదలవుతుంది. అది మనశ్శాంతి దూరం చేస్తుంది. ఆర్థిక నష్టాలు కలిగించవచ్చు. కనుక ఇంట్లో చీకటి కాకుండా జాగ్రత్త పడడం అవసరం. సంధ్య వేళలో నిద్రపోవడ మంచిది కాదు. అది ఉదయ సంధ్య అయినా సాయం సంధ్య అయినా సరే. అందుకే ఉదయం సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలని పెద్దలు చెబుతుంటారు. సాయం సంధ్య వేళలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిద్రపోకూడదు. ఇలా పడుకుంటే లక్ష్మి అలిగి వెళ్లి పోతుందట. సంధ్యా లక్ష్మీని ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉండాలని శాస్త్రం చెబుతోంది. సూర్యాస్తమయ సమయంలో తప్పనిసరిగా పితరులను తలచుకొని వారి దీవెనలకోసం వేడుకోవాలట. ఇలా చెయ్యడం వల్ల వంశంలోని పూర్వీకుల దీవెనల వల్ల జీవితంలో దురదృష్టం ఎదురుకాకుండా ఉంటుంది. జీవితం విజయపథంలో నడుస్తుందని నమ్మకం. పితరుల దీవెనలు లేకపోతే జీవితంలో అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతాయని ప్రతీతి. కాబట్టి రోజు ఒకసారి పెద్దలను స్మరించుకొవడం వల్ల వారి దీవెనలు పొందవచ్చు. అందువల్ల కష్టాలు తీరిపోవచ్చు. ఇలాంటి కొన్ని చిన్న చిన్న పరిహారాలు చేసుకోవడం ద్వారా జీవితంలోకి సకారాత్మక శక్తిని ఆహ్వానించ వచ్చు. అకారణంగా కష్టాల పాలు కాకుండా మనలను మనం కాపాడుకోవచ్చు. గమనిక: పండితులు, వివిధ ఆధ్యాత్మిక పుస్తకాల్లో పేర్కొన్న కొన్ని పరిష్కారాలను ఇక్కడ యథావిధిగా అందించాం. ఇందులో పేర్కొన్న అంశాలకు 'ఏబీపీ దేశం', 'ఏబీపీ నెట్‌వర్క్' బాధ్యత వహించదని గమనించగలరు.

# జయహో ఛత్రపతి శివాజీ మహారాజ్

## - ఔరంగజేబ్ బంధించినపుడు 'ఆగ్రా జైలు' నుంచి శివాజీ ఎలా తప్పించుకున్నారు.?



ఛత్రపతి శివాజీని ఎలాగైనా ఔరంగజేబ్ దర్బారుకు పంపించాలని దక్షిణాన ఔరంగజేబ్ వైస్రాయ్ మీర్జా రాజాసింగ్ కంకణం కట్టుకున్నాడు. కానీ ఆయన్ను అక్కడికి పంపడం అంత సులభం కాదు. పురందర్ ఒప్పందంలో మొఘల్ మన్సబ్ కోసం పనిచేయడానికి, రాజ దర్బారుకు వెళ్లడానికి ఒప్పుకునేది లేదని శివాజీ స్పష్టంగా చెప్పారు. దానికి కొన్ని ప్రత్యేక కారణాలు కూడా ఉన్నాయి. ఔరంగజేబ్ మాటలపై శివాజీకి ఏమాత్రం నమ్మకం లేదు. తన మాట నెగ్గించుకోడానికి ఔరంగజేబ్ ఎంతకైనా తెగిస్తాడని శివాజీ అనుకునేవారు. ప్రముఖ చరిత్రకారుడు జదునాథ్ సర్కార్ తన 'శివాజీ అండ్ హిజ్ టైమ్స్' పుస్తకంలో ఆ ఘటన గురించి రాశారు. "మీరు ఔరంగజేబ్‌ను కలిస్తే ఆయన తర్వాత మిమ్మల్ని దక్కనుకు వైస్రాయ్‌గా చేస్తారేమో. బీజాపూర్, గోల్కొండను ఆక్రమించుకోడానికి తన నాయకత్వంలో ఒక దళాన్ని పంపిస్తారేమో' అని శివాజీని కలిసిన జయ్ సింగ్ ఆయనలో ఆశలు రేపారు. అయితే ఔరంగజేబ్ అలాంటి హామీలు ఏవీ ఇవ్వలేదు" అని చెప్పారు.

### ఆగ్రా బయల్దేరిన శివాజీ

ఔరంగజేబ్‌ను కలిస్తే బీజాపూర్ నుంచి పన్ను వసూలు చేసుకోవడానికి ఆయన తనకు అనుమతి ఇస్తారేమోనని శివాజీ మనసులో అనుకున్నారు. మరాఠా దర్బార్‌లో అదే విషయం మీద చర్చ జరిగినపుడు ఔరంగజేబ్‌ను కలవడానికి శివాజీ ఆగ్రా వెళ్తే బాగుంటుందనే అందరూ నిర్ణయానికి వచ్చారు. దాంతో 1666 మార్చి 5న తల్లి జిజియాబాయికి రాజ్యం బాధ్యతలు అప్పజెప్పి, ఔరంగజేబ్‌ను కలవడానికి ఆగ్రా బయల్దేరారు శివాజీ. శివాజీ భద్రత చూసుకునే బాధ్యతను జయ్ సింగ్ ఆగ్రాలో ఉన్న తన కొడుకు కుమార్ రాం సింగ్‌కు అప్పగించారు. ఆగ్రా రావడానికి ఖర్చుల కోసం శివాజీకి ఔరంగజేబ్ లక్ష రూపాయలు ముందే చెల్లించే ఏర్పాట్లు కూడా చేశారు. ఆ దారిలో ఉండగానే శివాజీకి ఔరంగజేబు నుంచి ఒక లేఖ అందింది. ప్రముఖ చరిత్రకారుడు ఎస్ఎం పగాడీ తన 'ఛత్రపతి శివాజీ' పుస్తకంలో ఆ లేఖలోని వివరాల గురించి రాశారు. "మీరు ఇక్కడకు ఎలాంటి సంకోచం లేకుండా రండి. మీ మనసులో ఎలాంటి ఆందోళన ఉంచుకోకండి. నన్ను కలిశాక మీకు రాచ మర్యాదలు జరుగుతాయి. మిమ్మల్ని తిరిగి గౌరవంగా ఇంటికి వెళ్లనిస్తాం. మీరు వేసుకోడానికి నేను ఖిలాత్ అంటే ఖరీదైన దుస్తులను కూడా పంపుతున్నాను" అని ఆ లేఖలో ఉంది.

### శివాజీకి అవమానం



1666 మే 9న శివాజీ ఆగ్రా శివారు ప్రాంతానికి చేరుకున్నారు. అప్పట్లో ఔరంగజేబ్ దర్బార్ అక్కడే ఉండేది. మే 12న ఆయన ఔరంగజేబ్‌ను కలవాలని చెప్పారు. దర్బారులో 'శివాజీ రాజా' అని గట్టిగా పేరు పిలవగానే, శివాజీ, ఆయన కొడుకు శంభాజీ, పది మంది అనుచరులను ఔరంగజేబ్ సభలోకి తీసుకెళ్లారు కుమార్ రాం సింగ్. మరాఠా రాజ్యం తరఫున ఔరంగజేబ్‌కు 2 వేల బంగారు నాణాలు 'నజర్'గా, 6 వేల రూపాయల 'నిసార్'గా అందించారు. శివాజీ.. ఔరంగజేబ్ సింహాసనం దగ్గరికి వెళ్లి ఆయనకు మూడుసార్లు సలాం చేశారు. ఒక క్షణంపాటు సభ అంతా నిశ్శబ్దం అలుముకుంది. ఔరంగజేబ్ తల ఊపి శివాజీ బహుమతులు స్వీకరించారు. తర్వాత తన సహాయకుడి చెవిలో చక్రవర్తి ఏదో చెప్పారు. దాంతో శివాజీని మూడో హోదాలో ఉండే మన్సబుదారుల కోసం అప్పటికే ఏర్పాటు చేసిన వరుసలోకి తీసుకెళ్లారు. సభ ఎప్పటిలాగే నడుస్తోంది. కానీ, తనకు అలాంటి స్వాగతం లభిస్తుందని శివాజీ ఊహించలేదు.

### బుసలుకొట్టిన శివాజీ కోపం

ఆ సమయంలో శివాజీ ఎలా స్పందించారో జదునాథ్ సర్కార్ తన పుస్తకంలో రాశారు. ఆగ్రా బయట తనకు స్వాగతం పలకడానికి రామ్ సింగ్, ముఖ్లిస్ ఖాన్ లాంటి మామూలు అధికారులను ఔరంగజేబ్ పంపించడం శివాజీకి నచ్చలేదు. సభలో తల వంచిన తన గురించి ఒక మంచి మాట చెప్పడం గానీ, ఆయనకు ఏదైనా బహుమతులు ఇవ్వడం గానీ చేయలేదు. దానికి తోడు ఆయన్ను సాధారణ మన్సబుదారుల మధ్యలో ఎన్నో వరుసల వెనక నిలబెట్టారు. అక్కడ నుంచి ఔరంగజేబ్ కూడా సరిగా కనిపించడం లేదు. అప్పటికే శివాజీ కోపం కట్టలుతెంచుకుంది. ఆయన రామ్ సింగ్‌తో "నన్ను ఎవరి మధ్య తీసుకొచ్చి నిలబెట్టావ్" అని అడిగారు. రాం సింగ్ ఆయనతో "మీరు పాంచ్ హజారీ (5 వేల మంది సైనికులకు అధిపతి) మన్సబ్‌దారుల మధ్య ఉన్నారు" అని చెప్పారు. దాంతో శివాజీ బిగ్గరగా "నా ఏడేళ్ల కొడుకు, నా నౌకర్ నేతాజీ కూడా పాంచ్ హజారీలే. చక్రవర్తి అని గౌరవించి, అంత దూరం నుంచి ఆగ్రా వచ్చిన నన్ను వీళ్లతో పోల్చుతారా" అన్నారు. తర్వాత శివాజీ "నా ముందు ఉన్నది ఎవరు" అన్నారు. "రాజా రాయ్ సింగ్ సిసోడియా" అన్నాడు రాం సింగ్. దాంతో శివాజీ గట్టిగా "రాయ్ సింగ్%ా% రాజా జయ్ సింగ్ చేతి కింద వాడు. మీరు నన్ను వాళ్ల వరుసలో నిలబెడతారా" అని గద్దించారు.

### ఔరంగజేబ్‌కు రాం సింగ్ వివరణ



ఔరంగజేబ్ పదేళ్ల పాలనపై 'ఆలంగీర్‌నామా' పుస్తకం రాసిన మొహమ్మద్ కాజిమ్ అందులో ఆ తర్వాత ఏం జరిగిందో రాశారు. తనకు ఘోర అవమానం జరగడంతో రగిలిపోయిన శివాజీ రాం సింగ్‌తో గట్టిగట్టిగా మాట్లాడుతున్నారు. ఆయన దర్బార్‌లో అలా మాట్లాడుతుండడంతో రాం సింగ్ కంగారు పడిపోయి శివాజీ కోపం చల్లార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ శివాజీ శాంతించలేదు. కాసేపు అక్కడ నిలుచున్న శివాజీ తర్వాత ఆ వరుస నుంచి బయటికొచ్చి ఒక మూల కూర్చున్నారు. శివాజీ గట్టిగా అరవడం విన్న ఔరంగజేబ్.. ఆ అరుపులేంటి అన్నారు. దాంతో రాం సింగ్ చాకచక్యంగా జవాబు చెప్పారు. "సింహం అడవి జంతువు, అది ఇక్కడ ఉక్కపోతను భరించలేక, జబ్బు పడింది" అన్నారు. క్షమించమని ఔరంగజేబ్‌ను కోరిన రాం సింగ్.. దక్కన్ నుంచి వచ్చిన మహానుభావ్‌కు చక్రవర్తి దర్బార్ నియమాల గురించి తెలీదని చెప్పారు. దాంతో శివాజీని పక్కనున్న గదిలోకి తీసుకెళ్లి ఆయనపై పన్నీరు చల్లాలని ఔరంగజేబ్ చెప్పారు. ఆయన కుదుటపడిన తర్వాత, దర్బారు ముగిసేవరకూ వేచిచూడకుండా శివాజీని నేరుగా ఆయన కోసం ఏర్పాటు చేసిన విడిది ప్రాంతానికి తీసుకెళ్లాలని సూచించారు.

### శివాజీ ఉన్న భవనాన్ని చుట్టుముట్టారు

ఆగ్రా నగరం నాలుగు గోడల బయట జయ్‌పూర్ సరాయ్‌లో శివాజీకి విడిది ఏర్పాటు చేయాలని రాం సింగ్‌కు ఆదేశాలు అందాయి. శివాజీ జయ్‌పూర్ నివాసంలోకి వెళ్లగానే, ఒక అశ్విక దళం ఆ ఇంటిని నాలుగు వైపుల నుంచి చుట్టుముట్టింది. కాసేపటికే మరికొందరు సైనికులు అక్కడికి చేరుకున్నారు. వాళ్లు తమ ఫిరంగులను భవనానికి ఉన్న ప్రతి తలుపు వైపూ గురిపెట్టారు. కానీ సైనికులతో రహస్యంగా నిఘా పెట్టిన కొన్ని రోజులకు ఔరంగజేబ్‌కు శివాజీని చంపాలనే ఉద్దేశం లేదనే విషయం అర్థమైంది. డెనిస్ కింకెడ్ తన 'శివాజీ ద గ్రేట్ రెబల్' పుస్తకంలో ఆ సమయంలో జరిగిన వాటి గురించి వివరించారు. అయితే శివాజీకి తను ఉన్న ఆ భవనం నుంచి బయటకు వెళ్లడానికి అనుమతి లేదు. కానీ అప్పుడు కూడా ఔరంగజేబ్ నుంచి ఆయనకు అప్పుడప్పుడూ గౌరవ సందేశాలు వస్తూనే ఉన్నాయి. చక్రవర్తి ఆయనకు పండ్ల బుట్టల కూడా పంపించేవారు. శివాజీ ఆ తర్వాత ఔరంగజేబ్ ప్రధాన వజీర్ ఉమ్‌దావుల్ ముల్క్‌కు ఒక సందేశం పంపించారు. చక్రవర్తి నన్ను సురక్షితంగా తిరిగి పంపిస్తానని హామీ ఇచ్చారు. కానీ అది జరిగేలా ఏమాత్రం కనిపించడం లేదు అన్నారు. తనను చంపించడానికి తగిన సాకు కోసం ఔరంగజేబ్ వేచిచూస్తున్నాడని, కోపంలో



ఏదైనా చేసేలా తనను మెల్లమెల్లగా రెచ్చగొట్టాలనుకుంటున్నాడని శివాజీకి అర్థమైంది.

### హఠాత్తుగా మారిన శివాజీ ప్రవర్తన

భవనంలో బందీలా ఉన్న శివాజీపై నిఘా పెట్టిన సైనికులకు ఆయన ప్రవర్తనలో హఠాత్తుగా మార్పు అనిపించింది. ఆయన చాలా సంతోషంగా ఉన్నట్టు కనిపిస్తోంది. తనకు కాపలాగా ఉన్న సైనికులతో ఆయన నవ్వుతూ సరదాగా మాట్లాడుతున్నారు. సైనికాధికారులకు ఎన్నో బహుమతులు పంపిస్తున్నారు. ఆగ్రా వాతావరణం తనకు బాగా నచ్చిందని చెబుతున్నారు. తన కోసం ఎన్నో తీపి వంటకాలు, పండ్లు పంపిస్తున్న చక్రవర్తికి చాలా రుణపడి ఉంటానని శివాజీ అనడం కూడా విన్నారు. పాలన కార్యకలాపాలకు దూరంగా ఆగ్రా లాంటి సాంస్కృతిక నగరంలో ఉండడం చాలా



హాయిగా ఉందని శివాజీ వాళ్లతో అన్నారు. ఈలోపు ఔరంగజేబ్ గూఢచారులు ఆయనపై రాత్రింబవళ్లు నిఘా పెడుతూనే ఉన్నారు. శివాజీ ప్రస్తుతం చాలా సంతృప్తిగా కనిపిస్తున్నారని వాళు తమ చక్రవర్తికి ఒక సందేశం కూడా పంపించారు. ఔరంగజేబ్‌కు మరింత నమ్మకం కలిగేలా, తన తల్లి, భార్య కూడా తన దగ్గరకు వచ్చి ఉండడానికి అనుమతిస్తారా అని శివాజీ చక్రవర్తికి ఒక సందేశం కూడా పంపించారు. ఔరంగజేబ్ దానికి సరే అన్నారు. తమ ఇంటి ఆడవాళ్లను బందీలుగా చేసే వ్యక్తి, ఎప్పటికీ పారిపోయే సాహసం చేయడని ఔరంగజేబ్‌కు మనసులో అనిపించింది. కానీ, చక్రవర్తి అనుమతి లభించినా శివాజీ కుటుంబంలోని మహిళలు ఆగ్రాకు రాలేదన్నది వాస్తవం.



బహుశా, ఆ ప్రాంతంలో భారీ వర్షాల వల్ల వాళ్లు అంత సుదీర్ఘ ప్రయాణం చేయలేకపోయారని ఒక కారణంగా చెబుతారు. కొన్ని రోజుల తర్వాత తనతోపాటూ వచ్చిన మరాఠా అశ్వికులను తిరిగి తమ రాజ్యానికి పంపించాలని శివాజీ.. చక్రవర్తికి సందేశం పంపించారు. చక్రవర్తి స్వయంగా మరాఠా సైనికులను వదిలించుకోవాలని అనుకుంటున్నారు. శివాజీ స్వయంగా అలా అడిగేసరికి ఆయన సంతోషపడిపోయారు.

### అనారోగ్యం సాకుతో




తర్వాత తనకు అనారోగ్యంగా ఉందని శివాజీ సాకు చెప్పారు. బయట కాపలా ఉన్న మొఘల్ సైనికులకు ఆయన మూలుగులు కూడా వినిపిస్తున్నాయి. తన ఆరోగ్యం కుదుటపడాలని ఆయన ఇంటి బయట బ్రాహ్మణులకు, సన్యాసులకు ప్రతి సాయంత్రం బుట్టల్లో మిఠాయిలు, పళ్లు కూడా పంపించేవారు. బయట కాపలా కాస్తున్న సైనికులు కొన్ని రోజులు బయటకు వెళ్తున్న బుట్టలను తనిఖీ చేశారు. తర్వాత వాళ్లు వాటిని పట్టించుకోవడం మానేశారు. జదునాథ్ సర్కార్ తన పుస్తకం 'శివాజీ అండ్ హిజ్ టైమ్స్'లో ఆయన ఎలా తప్పించుకున్నారో వివరించారు. 1666 ఆగస్టు 19న శివాజీ బయట ఉన్న సైనికులకు తనకు చాలా అనారోగ్యంగా ఉన్నట్టు, పడుకున్నట్టు తెలిసేలా చేశారు. తన విశ్రాంతికి భంగం కలిగించవద్దని, ఎవరినీ లోపలికి పంపించవద్దని చెప్పించారు. అచ్చం తనలాగే కనిపించే తన సవతి సోదరుడు హీరాజీ ఫర్జాంద్‌కు తన బట్టలు, ముత్యాల హారం వేసి మంచంపై పడుకోబెట్టారు. శివాజీ కడియం ఉన్న ఆయన చెయ్యి మాత్రమే కనిపించేలా మిగతా శరీరం అంతా ఒక దుప్పటి కప్పేశారు. శివాజీ, ఆయన కొడుకు శంబాజీ వెదుర్ల సాయంతో భుజాలపై మోసే ఒక పళ్ల బుట్టలో కూర్చున్నారు. దానిని కూలీలు భవనం నుంచి బయటకు తీసుకొచ్చారు. కాపలా కాస్తున్న సైనికులు ఆ బుట్టలను తనిఖీ చేయాలనుకోలేదు. కూలీలు ఆ బుట్టలను నగరంలో నిర్మానుష్యంగా ఉన్న వీధుల్లోంచి తీసుకెళ్లారు. బయటకు చేరుకున్న తర్వాత కూలీలను తిరిగి పంపించేశారు. శివాజీ, ఆయన కొడుకు బుట్టల్లోంచి బయటకొచ్చి ఆగ్రా నుంచి ఆరు మైళ్ల దూరంలోని ఒక గ్రామం చేరుకున్నారు. అక్కడ ఆయన ప్రధాన న్యాయమూర్తి నీర్జీ రావ్‌జీ వాళ్ల కోసం ఎదురుచూస్తున్నారు.

### ఔరంగజేబ్‌కు చెమటలు పట్టాయి

మరో చరిత్రకారుడు ఎస్ఎమ్ పగాడీ తన 'ఛత్రపతి శివాజీ'లో ఇదే ఘటన గురించి మరో విధంగా చెప్పారు. "శివాజీ బుట్టలో దాక్కుని బయటికి వచ్చాడని అనుకోలేం. ఆయన పూర్తిగా నిస్సహాయ స్థితిలో బుట్టలో కూర్చునే లాంటి వ్యక్తి కాదు. ఆయన తొమ్మిదేళ్ల కొడుకు శంభాజీ కచ్చితంగా బుట్టలో కూర్చుని ఉంటాడు. కానీ శివాజీ కూలీ వేషంలో స్వయంగా ఆ బుట్ట మోసుకెళ్లి ఉంటారు" అన్నారు. ఈలోపు హీరాజీ ఫర్జాంద్ రాత్రంతా, తర్వాత రోజు మధ్యాహ్నం వరకూ అలా పడుకునే ఉన్నారు. గదిలోకి తొంగి చూసిన సైనికులకు ఆయన చేతికున్న శివాజీ బంగారు కడియం



కనిపించేది. దాంతో ఆయన అక్కడే పడుకుని ఉన్నారనుకునేవారు. నేల మీద కూర్చున్న మరో వ్యక్తి ఆయనకు మాలిష్ చేయడం కనిపించేది. సుమారు 3 గంటల సమయంలో హీరాజీ ఒక నౌకరుతో కలిసి ఆ ఇంటి నుంచి బయటపడ్డారు. వెళ్తూ వెళ్తూ "గట్టిగా అరవకండి, శివాజీకి ఆరోగ్యం సరిగా లేదు, ఆయనకు వైద్యం జరుగుతోంది" అని చెప్పారు. కాసేపటికి శివాజీ గది నుంచి ఎలాంటి శబ్దాలూ రాకపోవడంతో సైనికులకు సందేహం వచ్చింది. లోపలికెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరు. వారు, ఆ విషయం మొదట తమ నాయకుడు ఫలాద్ ఖాన్‌కు చెప్పారు. షాకైన ఫలాద్ ఖాన్ ఔరంగజేబ్ దగ్గరకు వెళ్లి, ఆయన కాళ్లపై పడిపోయాడు. ఆయన నోట "అంతా మాయ..మాయ.. శివాజీ అదృశ్యం అయిపోయాడు. ఆయన గాల్లో ఎగిరెళ్లారో లేక ఆయన్ను భూమి మింగేసిందో నాకు తెలీడం లేదు" అన్నాడు. అది వినగానే ఔరంగజేబ్‌కు కూడా చెమటలు పట్టాయి. తన రెండు చేతులతో తల పట్టుకున్న ఆయన చాలాసేపటి వరకూ అలాగే కూర్చుండిపోయారు. వెంటనే నలువైపులా తన సైనికులను పంపించి శివాజీ కోసం వెతికించారు. అధికారులను పరుగులు పెట్టించారు. కానీ, వారందరూ వట్టి చేతుల్తో వెనక్కు వచ్చారు.

### మరోదారిలో రాజ్‌గఢ్ చేరిన శివాజీ

శివాజీ తెలివిగా, మహారాష్ట్ర చేరుకోవడానికి పూర్తిగా భిన్నంగా ఉండే మార్గాన్ని ఎంచుకున్నారు. నైరుతి దిశగా మాల్వా, ఖాన్‌దేశ్ మీదుగా వెళ్లడానికి బదులు, ఆయన తూర్పు దిశగా వెళ్లాలని అనుకున్నారు. మధుర, అలహాబాద్, వారణాసి, పూరీ మీదుగా గోండ్వానా(ఒడిషా), గోల్కొండ దాటి తిరిగి రాజ్‌గఢ్ చేరుకున్నారు. ఔరంగజేబ్ పట్టు నుంచి బయటకు వచ్చిన ఆరు గంటల్లోనే ఆయన మధుర చేరుకున్నారు. అక్కడ శివాజీ తన జుట్టు, గడ్డం, మీసాలు తీయించుకున్నారు. ఒక సామాన్యుడి వేషంలో కాషాయ బట్టలు ధరించారు. డిసెంబర్‌లో ఒక ఉదయం శివాజీ తల్లి జిజియాబాయి తన గదిలో ఒంటరిగా కూర్చుని ఉన్నప్పుడు.. ఆమె సేవకుడు లోపలికొచ్చాడు. అమ్మా, ఒక సన్యాసి మిమ్మల్ని కలవాలని అంటున్నాడని చెప్పారు. ఆమె ఆయన్ను లోపలికి పంపించమని చెప్పారు. ఆ సన్యాసి లోపలికి రాగానే, జిజియాబాయి కాళ్లకు నమస్కరించాడు. ఆమె ఆయనతో "సాధువులు వేరే వారి కాళ్లపై ఎప్పటి నుంచి పడుతున్నారు" అన్నారు. జిజియాబాయి తన చేతులతో పైకి లేపి, ఆ సాధువు ముఖం చూడగానే గట్టిగా 'శివాబా' అని అరిచారు.

# చంద్రబాబువి చౌకబారు విమర్శలు : మంత్రి పెద్దిరెడ్డి ధ్వజం




అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన ఆరోపణలను ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి తిప్పికొట్టారు. ఇసుక, లిక్కర్, భూ మాఫియా అంటూ తనను విమర్శించిన చంద్రబాబు రాష్ట్రంలో గెలిచే పరిస్థితులు లేవని పేర్కొన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కుప్పం నియోజకవర్గానికి కనీసం తాగునీటిని అందించలేని చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు, చిత్తూరు జిల్లా ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఏం చేశాడో చెప్పుకోలేని స్థితిలో చంద్రబాబు ఉన్నాడని ఆరోపించారు. మామకు వెన్ను వెన్నుపోటు పొడిచి జిల్లా మొత్తానికి చెడ్డపేరు తీసుకొచ్చారని విమర్శించారు. గతంలో మద్యపాన నిషేధాన్ని, రూ.2 కిలో బియ్యం పథకాన్ని ఎత్తివేసిందో ఎవరో ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. ఇంటికో ఉద్యోగమంటూ నిరుద్యోగులను మోసం చేసిన చంద్రబాబును ఎవరూ నమ్మరని అన్నారు.

# బహిరంగసభ జరుగుతుండగా కుప్పకూలిన సభా వేదిక..



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సీతాపూర్ పట్టణంలో సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ బహిరంగ సభ నిర్వహించింది. ఎస్బీఎస్పీ చీఫ్ ఓపీ రాజ్‌భర్ అధ్యక్షతన సభ జరుగుతుండగా ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. రాజ్‌భర్ సహా ఎస్బీఎస్పీ నేతలంతా సభా వేదికపై ఆసీనులై ఉండగా.. ఒక్కసారిగా ఆ వేదిక వెనుక భాగం కుప్పకూలింది. దాంతో ముఖ్య నేతల వెనుక వరుసలో కూర్చుని ఉన్న ద్వితీయ శ్రేణి నేతలంతా కిందపడిపోయారు. భారీ శబ్దంతో వేదిక కూలిపోవడంతో ముందు వరుసలో కూర్చున్న నేతలకు ముందుగా అర్థం కాలేదు. తర్వాత వెనుదిరిగి చూడగా వేదిక కూలి నేతలంతా కిందపడి ఉన్నారు. దాంతో కార్యకర్తలు, పోలీసులు హుటాహుటిన వేదిక దగ్గరికి పరుగులు తీసి పడిపోయిన నేతలకు సాయమందించారు. ఈ ఘటనలో కొందరు నేతలకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# జేడీ(యూ)-బీజేపీ సర్కార్ ఏడాదిలోపే కుప్పకూలుతుంది : ప్రశాంత్ కిషోర్



బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటు కోసం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేలో చేరేందుకు సీఎం నితీష్ కుమార్ రాజీనామా చేసిన అనంతరం రాజకీయ పరిణామాలపై వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ స్పందించారు. బిహార్‌లో జేడీ(యూ)–బీజేపీ కూటమి ఎక్కువ కాలం కొనసాగలేదని ప్రశాంత్ కిషోర్ స్పష్టం చేశారు. ఈ కూటమి 2025లో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికల వరకూ నిలవబోదని తేల్చిచెప్పారు. జేడీ(యూ)–బీజేపీ ప్రభుత్వం ఏడాది అంతకంటే తక్కువ కాలమే అధికారంలో ఉంటుందని అన్నారు. ఈ విషయం తాను రాసిస్తానని ప్రశాంత్ కిషోర్ చెప్పుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన ఆరు నెలల తర్వాత మార్పు జరుగుతుందని అన్నారు. ఇక నితీష్ కుమార్ ఆదివారం సాయంత్రం 5 గంటలకు బిహార్ సీఎంగా తొమ్మిదో సారి ప్రమాణ స్వీకారం చేశారు. నితీష్‌తో పాటు బీజేపీకి చెందిన ఇద్దరు డిప్యూటీ సీఎంలు సమ్రాట్ చౌధురి, విజయ్ సిన్హాతో పాటు ఆరుగురు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మహాకూటమి సంకీర్ణ ప్రభుత్వంలో పరిస్థితులు సవ్యంగా లేనందునే తాను కూటమి నుంచి వైదొలగుతున్నానని నితీష్ కుమార్ చెప్పుకొచ్చారు. పార్టీ కార్యకర్తలు సహా ప్రతి ఒక్కరి సలహాలకు అనుగుణంగా తాను ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు రాజీనామా పత్రాన్ని సమర్పించిన అనంతరం నితీష్ కుమార్ విలేకరులతో మాట్లాడారు.

# కాలేజీ హాస్టల్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఇంజినీరింగ్ విద్యార్థిని



ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత దవాఖానలో చికిత్స పొందుతూ మరణించడం నంద్యాల జిల్లాలో చర్చనీయాంశమైంది. సదరు విద్యార్థిని మూడు నెలల క్రితం పాణ్యం మండలంలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో చేరింది. అయినా ఆమె గర్భిణిగా ఉన్న సంగతి కళాశాల యాజమాన్యం గుర్తించకపోగా, ఆడ బిడ్డకు జన్మనిచ్చేందుకు తోటి విద్యార్థినులకు కూడా తెలియకపోవడం ఆసక్తికర పరిణామం. ఇదిలా ఉంటే శుక్రవారం మధ్యాహ్నం ఆ విద్యార్థిని తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి, కళాశాలకు రావాలని కోరింది. అదే రోజు రాత్రి హాస్టల్‌లోని బాత్ రూమ్‌లో ఆడబిడ్డను ప్రసవించిన తర్వాత స్పృహ కోల్పోవడంతో కళాశాల ఉద్యోగులు ఆమెను దవాఖానలో చేర్చారు. తీవ్రంగా రక్త స్రావం కావడంతో ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. దీంతో ఆమె శనివారం మరణించింది. ఈ ఘటనపై పాణ్యం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## 335 బ్యాంకు ఖాతాలు స్తంభింపజేసిన పోలీసులు.. అన్‌ఫ్రీజ్ కోసం లక్షల్లో లంచం డిమాండ్




అహ్మదాబాద్: అనుమానిత లావాదేవీల ఆరోపణలతో పలు వ్యక్తులకు చెందిన సుమారు 335 బ్యాంకు ఖాతాలను పోలీసులు స్తంభింపజేశారు. ఆ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేసేందుకు లక్షల్లో డబ్బులు డిమాండ్ చేశారు. ఒక వ్యక్తి పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ స్కామ్‌కు సంబంధించి ముగ్గురు పోలీస్ అధికారులపై కేసు నమోదు చేశారు. గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కేరళకు చెందిన కార్తీక్ భండారీ గుజరాత్‌లోని జునాగఢ్‌లో నివసిస్తున్నాడు. తన బ్యాంకు ఖాతాను బ్యాంకు అధికారులు స్తంభించినట్లు గత ఏడాది డిసెంబర్‌లో తెలుసుకున్నాడు. బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా జునాగఢ్ సైబర్ క్రైమ్ సెల్ పోలీసుల ఆదేశాల మేరకు ఇలా చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. కాగా, కార్తీక్ తన బ్యాంకు ఖాతా ఫ్రీజ్ గురించి జునాగఢ్ సైబర్ సెల్ పోలీసులను సంప్రదించాడు. కొన్ని డాక్యుమెంట్లు, బ్యాంకు స్టేట్‌మెంట్‌లను వారు అడిగారు. వాటిని సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. దీంతో జనవరి 16న జునాగఢ్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ) కార్యాలయానికి వెళ్లాడు. సైబర్ క్రైమ్ సెల్ ఇన్‌స్పెక్టర్ ఏఎం గోహిల్, ఏఎస్ఐ దీపక్ జానీని కలిశాడు. కోట్లలో అనుమానిత లావాదేవీల జరుగడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి తమకు రహస్య సమాచారం అందినట్లు ఏఎస్ఐ జానీ తెలిపాడు. బ్యాంకు ఖాతా అన్‌ఫ్రీజ్ చేసేందుకు రూ. 25 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. మరోవైపు తాను అంత డబ్బు ఇచ్చుకోలేనని, మూడు నుంచి నాలుగు లక్షలు ఇస్తానని కార్తీక్ తెలిపాడు. అయితే బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేసిన ఇతర ఖాతాదారులు కనీసం రూ.20 లక్షలు లంచంగా ఇచ్చారని పోలీస్ అధికారి జానీ చెప్పాడు. మూడు, నాలుగు లక్షలకు సీనియర్ పోలీసు అధికారులు ఒప్పుకోరని అన్నాడు. అలాగే ఈ వ్యవహారాన్ని ఈడీకి బదిలీ చేస్తామని ఇన్‌స్పెక్టర్ ఏఎం గోహిల్ బెదిరించాడు. కాగా, కార్తీక్ తన న్యాయవాది సలహా మేరకు రేంజ్ ఐజీని సంప్రదించాడు. తన బ్యాంకు ఖాతాను అన్‌ఫ్రీజ్ చేయాలంటూ దరఖాస్తు సమర్పించాడు. దీంతో దీనిపై విచారణ జరుపాలని ఇన్‌స్పెక్టర్ ఎస్ఎన్ గోహిల్‌ను ఐజీ నీలేష్ జజాడియా ఆదేశించారు. అయితే పోలీసుల దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇన్‌స్పెక్టర్ తరల్ భట్ అనేక బ్యాంకు ఖాతాల జాబితాను సిద్ధం చేశారని, అనుమానాస్పద లావాదేవీల సాకుతో వాటిని స్తంభింపజేయాలని ఇన్‌స్పెక్టర్ ఏఎం గోహిల్‌కు చెప్పినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో విచారణ సాకుతో ముగ్గురు పోలీస్ అధికారులు కలిసి సుమారు 335 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు దర్యాప్తులో బయటపడింది. మరోవైపు బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అయిన ఖాతాదారులు తమ వద్దకు వచ్చినప్పుడు వారి నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేసేందుకు ముగ్గురు పోలీస్ అధికారులు ప్రయత్నించినట్లు అంతర్గత విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో జునాగఢ్ స్పెషల్ ఆపరేషన్స్ సైబర్ క్రైమ్ సెల్ ఇన్‌స్పెక్టర్లు తరల్ భట్, ఏఎం గోహిల్, ఏఎస్ఐ దీపక్ జానీపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అలాగే గోహిల్, జానీని సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారంపై మరింతగా దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిబ్రవరిలో శ్రీవారి ఆలయంలో నిర్వహించే విశేష పర్వదినాలు ఇవే



తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి నెలలో జరగనున్న విశేష పర్వదినాల వివరాలను టీటీడీ అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 9న పురందరదాసుల ఆరాధనోత్సవం, 10న తిరుకచ్చినంబి ఉత్సవాలు ప్రారంభం, 14న వసంతపంచమి, 16న రథసప్తమి, 19న తిరుకచ్చినంబి శాత్తుమొర, 20న భీష్మ ఏకాదశి, 21న కులశేఖరాళ్వార్ వర్ష తిరునక్షత్రం ఉత్సవాలు జరుగుతాయన్నారు. 24న కుమారధార తీర్థముక్కోటి, మాఘ పౌర్ణమి గరుడసేవ, 16వ తేదీన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రథసప్తమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డ్రగ్స్ కంట్రోల్ అధికారుల తనిఖీలు



హైదరాబాద్ : డ్రగ్స్ కంట్రోల్ అధికారులు అక్రమార్కులపై కొరడా ఝులిపించారు. నకిలీ మందుల అమ్మకాలపై నిరంతర దాడులు నిర్వహిస్తున్నారు. మెడికల్ షాపుల్లో నాసిరకం మందుల విక్రయాలతో పాటు అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని ఫలకునుమా, జంగంమెట్‌లోని క్లినిక్, మెడికల్ షాపు ల్లో తనిఖీలు నిర్వహించారు. రూ.1.20 లక్షల విలువైన మందులను సీజ్ చేశారు. అలాగే మెదక్ జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న క్లినిక్‌ను సీజ్ చేశారు.

## మున్సిపల్ వాహనంలో కుక్కల తరలింపు.. బైకర్ ఏం చేశాడంటే?



లక్నో: మున్సిపల్ కార్పొరేషన్ వాహనంలో వీధి కుక్కలను తరలిస్తున్నారు. అయితే ఆ వాహనాన్ని అనుసరించిన బైకర్ బోను లాక్ తీశాడు. దీంతో ఆ వాహనంలోని కుక్కలు రోడ్డుపైకి దూకి తప్పించుకున్నాయి. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఈ సంఘటన జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ వాహనంలో సుమారు పది వీధి కుక్కలను తరలిస్తున్నారు. ఆ వాహనం మెల్లగా వెళ్తుండగా ఒక వ్యక్తి బైక్‌పై దానిని అనుసరించాడు. మున్సిపల్ వాహనంలో కుక్కలను ఉంచిన బోను గేట్ లాక్ తీశాడు. దీంతో కొన్ని కుక్కలు రోడ్డు మీదకు జంప్ చేసి తప్పించుకున్నాయి. కాగా, ఒక వ్యక్తి తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మున్సిపల్ కార్పొరేషన్ వాహనంలో తరలిస్తున్న కుక్కలను బైకర్ విడిపించడం ఒప్పా?, తప్పా? అన్న చర్చకు దారి తీసింది. నెటిజన్లు మిశ్రమంగా స్పందించారు. కొందరు ఆ బైకర్ చర్యను సమర్థించగా మరికొందరు తప్పుపట్టారు. మరోవైపు వీధి కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ తర్వాత వాటిని పట్టుకున్న ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది వదిలిపెడతారని ఒకరు తెలిపారు. అయితే బైకర్ చర్య వల్ల వేర్వే ప్రాంతానికి చేరిన ఆ కుక్కలకు స్థానిక కుక్కల నుంచి ముప్పు ఉంటుందని అతడు హెచ్చరించాడు. అలాగే వాహనం వేగంగా వెళ్తునప్పుడు ఒకవేళ కుక్కలు రోడ్డు మీదకు దూకి ఉంటే ప్రమాదం బారిన పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో బైకర్ చర్య తప్పని అన్నాడు.

## తమిళనాడులో ఘోర ప్రమాదం.. ఆరుగురు మృతి



చెన్నై : తమిళనాడులో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగిలిపట్టి – పున్నయపురం మధ్య జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సిమెంట్ బస్తాల లోడ్‌తో వెళ్తున్న ట్రక్కును కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రమాదం ఆదివారం తెల్లవారుజామున 3:30 గంటలకు చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కారు డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తిరునేల్‌వేలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆ రామాలయానికి బాంబు బెదిరింపులు.. పోలీసులు అప్రమత్తం



లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలోని రామ్ జానకి టెంపుల్‌ను బాంబులతో పేల్చేస్తామని పోస్టర్లు వెలిశాయి. అయోధ్యలోని రామమందిరం ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరిగిన ఆరు రోజుల తర్వాత రామ్ జానకి టెంపుల్‌ను పేల్చేస్తామని పోస్టర్లు వెలియడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ ఆలయం గోడలపై పోస్టర్లు వెలియడంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా బీజేపీ లీడర్ రోహిత్ సాహును కూడా చంపుతామని హెచ్చరించారు. రామ్ జానకి టెంపుల్ ట్రస్టీగా రోహిత్ కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా రోహిత్ సాహు సోదరుడు రాహుల్ సాహు మాట్లాడుతూ.. ఆలయాన్ని బాంబులతో పేల్చేస్తామని వాల్ పోస్టర్లు వెలిశాయని ఈ ఉదయం తనకు సమాచారం అందిందన్నారు. తాను అక్కడికి వెళ్లి చూడగా ఆలయంలో బెదిరింపు పోస్టర్లు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వాటిని చూసి భయమేసిందన్నారు. ముందస్తు జాగ్రత్తగా ఆలయం తలుపులు మూసి, పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు రాహుల్ సాహు తెలిపారు. ఈ బాంబు బెదిరింపు పోస్టర్లపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. భక్తులు అటు వైపు వెళ్లకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

## బీహార్ ప్రజలకు నితీశ్ క్షమాపణ చెప్పాలి.. అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్



హైదరాబాద్ : జేడీయూ అధినేత నితీశ్ కుమార్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మండిపడ్డారు. ఆర్జేడీతో తెగదెంపులు చేసుకుని మళ్లీ బీజేపీతో చేతులు కలపడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. ఇలా కూటములు మారుతూ బీహార్ ప్రజలను నితీశ్ తప్పుదోవ పట్టిస్తున్నారని, తక్షణమే బీహారీలకు ఆయన క్షమాపణ చెప్పాలని ఓవైసీ డిమాండ్ చేశారు. బీజేపీ బీ టీమ్ ఓవైసీ అని నిన్నటి వరకు నితీశ్ కుమార్ మాట్లాడారు. ఇప్పుడేమో అదే బీజేపీతో జతకట్టడం నితీశ్‌కు సిగ్గు అనిపిస్తలేదా అని ధ్వజమెత్తారు. నితీశ్ కుమార్ ఎప్పటికైనా మళ్లీ ఎన్డీఏలో చేరుతారని, ఇదే విషయాన్ని తాను ఎప్పట్నుంచో చెబుతున్నానని ఓవైసీ గుర్తు చేశారు. ఈ దేశం మొత్తం తమ చేతుల్లోనే ఉండాలని బీజేపీ అనుకుంటుంది అని ఆయన అన్నారు.

## నూతన గ్రామ పంచాయతీలను ప్రారంభించి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని ఆదివారం నాడు నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి వై మాందాపూర్ ,అంసానుపల్లి, జలాల్పూర్ గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీలను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే కు వై మాదాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు తదుపరి నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కొబ్బరికాయ కొట్టి రిబ్బను కట్ చేసిన సునీత లక్ష్మారెడ్డి, మదన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినుండి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికై పాటుపడుతూనా ఏకైక బిఆర్ఎస్ ప్రభుత్వం గత కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీలు కార్యాలయాలు అంటేనే భయంకరంగా ఉండేవీ గ్రామపంచాయతీ కార్యాలయం లోకి రావడానికి గ్రామ ప్రజలు భయానికి గురయ్యావారు కానీ ఇప్పుడు మన మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర



రావు గ్రామ పంచాయతీని గుర్తించి నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలకు శ్రీకారం చుట్టారు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ దేనే అని నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునిత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వై మాందాపూర్ గ్రామ సర్పంచ్ ని అభినందించి పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ , మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ , కొల్చారం మండలం యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు , మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజా గౌడ్ , ఆయా గ్రామాల సర్పంచులు మాధవి శ్రీశైలం , చలం ఝాన్సీ యాదగిరి, శ్రీనివాస్, ఉమా రాజా గౌడ్ , గోదావరి వెంకట రాములు , పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, ఎంపీడీవో గణేష్ రెడ్డి , పి ఆర్, ఏ ఈ ఇఫ్రాన్, ఏపీఓ మైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ సివిల్ జడ్జ్‌గా ఎంపికైన ఎస్.ఎస్. నమ్రత

### - న్యాయ సంకల్పం విజయకేతనం



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** కర్నూలు నగరానికి చెందిన సగిరె శివ నమ్రత జూనియర్ సివిల్ జడ్జ్‌గా ఎంపికయ్యారు. గత డిసెంబర్ 14, 15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతిలో ఇంటర్వ్యూ నిర్వహించింది. జనవరి 25 న ప్రకటించిన ఫలితాల్లో నమ్రత జూనియర్ సివిల్ జడ్జ్‌గా ఎంపికయ్యారు.కర్నూలు నగరానికి చెందిన సగిరె రమేష్‌బాబు, రాజేశ్వరి దంపతుల కూతురు నమ్రత చిన్ననాటి నుండే చదువుల్లో ప్రతిభ కనబరిచేది. ప్రాథమిక విద్య సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ స్కూల్, ఎన్.ఆర్.పేట, కర్నూలులో, ఇంటర్ ఎం.పి.సి. నారాయణ కర్నూలు లో చదివి 973 మార్కులు సాధించింది. బి.ఏ., ఎల్.ఎల్.బి., డి.ఎస్.ఎన్.ఎల్.యు. వైజాగ్‌లో 2017%--%2022లో చదివి అత్యుత్తమ మార్కులు సాధించి ఉత్తీర్ణురాలయ్యారు. 2023 మే నుండి ఎన్.సి.ఎల్.టి.లో ఎల్.ఆర్.ఏ. గా పనిచేస్తూ జూనియర్ సివిల్ జడ్జ్ పరీక్షలకు సిద్ధమై జూనియర్ సివిల్ జడ్జ్‌గా ఎంపికయ్యారు. చిన్న వయసులోనే మహిళా న్యాయమూర్తిగా ఎంపిక కావడం పట్ల ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## టి ఎస్ యు టి ఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

### - మంత్రి సీతక్క



**ములుగు(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి ఎస్ యు టి ఎఫ్) డైరీ క్యాలెండర్ ను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క. ములుగు జిల్లా క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. అనంతరం 317 జి వొ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలనీ బదిలీలు పదోన్నతులు ఇవ్వాలని కమిటి నాయకులు వినతి పత్రం ఇచ్చారు.ఈకార్యక్రమంలో (టి ఎస్ యు టి ఎఫ్ ) రాష్ట్ర కార్యదర్శి, ములుగు జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు. ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవ రెడ్డి.కోశాధికారి పోడియం సమ్మయ్య. ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి జిల్లా కార్యదర్శి ములుకాల వెంకటస్వామి. ఈక లక్ష్మీనారాయణ.సుతారి పాపారావు.రఘురాం. భూమిరెడ్డి. రమేష్. పాపారావు, సమ్మేశ్వర్ రావు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి సిద్ధమైన కేసీఆర్

పాల్గొంటున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 1న అసెంబ్లీకి వెళ్లి ప్రమాణ స్వీకారం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇక ఇటీవల పార్టీకి చెందిన ఎంపీలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడే దళం బీఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని, రాబోయే పార్లమెంటు సమావేశాల్లో బీఆర్ఎస్ ఎంపీలు తెలంగాణ హక్కుల సాధన కోసం గళం విప్పాలని దిశానిర్దేశం చేశారు.

ఈ నెల చివర్లో ప్రారంభమై వారం రోజులపాటు సాగనున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపించాలని కేసీఆర్ ఎంపీలకు స్పష్టం చేసారు.నదీ జలాల కేటాయింపులు, ఉమ్మడి ఆస్తుల పంపకాలతో పాటు పెండింగులో ఉన్న రాష్ట్ర విభజన హామీల సాధనకోసం ఇప్పటికే ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. నాడైనా నేడైనా తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే సందర్భాల్లో అడ్డుకుని కాపాడలవలసిన బాధ్యత మరోసారి బీఆర్ఎస్ ఎంపీలదేనని స్పష్టం చేశారు.

దాదాపు మూడు గంటల పాటు సాగిన సమావేశంలో, పార్లమెంటు ఉభయ సభల్లో, పలు అంశాలపై అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించాల్సిన విధానాలపై పార్టీ అధినేత కేసీఆర్ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికల్లోనూ మరోసారి గజ్వేల్ నుంచి పోటీ చేసిన కేసీఆర్ 45,031 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇదే ఎన్నికల్లో కామారెడ్డిలో కూడా పోటీ చేసిన కేసీఆర్ బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి చేతిలో ఓడిపోయారు. ఇక్కడ రెండో స్థానంలో నిలిచారు.

## అండగా నిలిచి అధికారంలోకి తెచ్చినా కృతజ్ఞత లేదు

ఆంధ్ర ప్రజలకు న్యాయం జరిగే వరకూ ఎలాంటి త్యాగానికికైనా తాను సిద్ధంగా ఉన్నానని ఎలాంటి పోరాటానికైనా సిద్ధం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

### ప్రత్యేక హెూదా ఏమైంది.?

బీజేపీ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తామని ఇదే తిరుపతిలో నిలబడి ప్రధాని మోదీ మాట ఇచ్చారని, ఆ హామీ ఏమైందని షర్మిల ప్రశ్నించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మోదీ చేసింది అన్యాయమని బీజేపీది కేడీల పార్టీ అని తీవ్ర విమర్శలు చేశారు. ప్రత్యేక హెూదా వచ్చి ఉంటే ఏపీకి ఎన్నో పరిశ్రమలు, లక్షల్లో ఉద్యోగాలు వచ్చేవని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ హెూదా ఇస్తే నిధులు ఇవ్వని వ్యక్తి మోదీ అని మండిపడ్డారు. రాజధానికి కూడా నిధులు ఇవ్వలేదని దుయ్యబట్టారు. మోదీ మనకు వెన్నుపోటు కాదని కడుపులో పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా, జగనన్న, చంద్రబాబు బీజేపీకి బానిసలయ్యారని ఆరోపించారు.

### ఒక్క రాజధానీ లేదు

టీడీపీ హయాంలో చంద్రబాబు అమరావతి అని, సింగపూర్ అని త్రీడీ గ్రాఫిక్స్ చూపించారని వైసీపీ హయాంలో జగనన్న 3 రాజధానులన్నారని, చివరకు ఒక్క రాజధానీ లేదని షర్మిల ఎద్దేవా చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మెట్రో ఉన్నా ఏపీలో మాత్రం లేదని, ఆంధ్ర ప్రజలు అంత తీసిపోయారా.? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు, జగన్ బీజేపీకి బానిసలుగా మారి ఏపీ ప్రజలను సైతం బానిసలుగా మార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. 'ఒక్క సీటూ గెలవని బీజేపీ ఏపీలో రాజ్యమేలుతోంది. వైఎస్ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు పనులను రూ.4 వేల కోట్లతో 90 శాతం పూర్తి చేశారు. జగనన్న సీఎం అయ్యాక కనీసం ఆ 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. గాలేరు నగరి ప్రాజెక్టును అటకెక్కించారు. వైఎస్ కట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయని మీరు వైఎస్ వారసుల ఎలా అవుతారు.? వైఎస్ పాలనకు, జగన్ పాలనకు ఆకాశానికి, పాతాళానికి ఉన్న తేడా ఉంది.' అని వ్యాఖ్యానించారు.

### మాట తప్పే నాయకుడు జగన్

వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాట మీద నిలబడే నాయకుడు అని జగన్ మాట తప్పే నాయకుడు అని షర్మిల విమర్శించారు. మద్యపాన నిషేధం చేయకపోతే ఓట్లు అడగను అని ఆనాడు జగన్ చెప్పారని గుర్తు చేశారు. మేనిఫెస్టో అంటే బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటిది అన్న జగన్ ఇచ్చిన ప్రతి మాట తప్పారని ఎద్దేవా చేశారు. వైసీపీ, టీడీపీలకు ఓట్లేస్తే టీడీపీకి ఓట్లేసినట్లేనని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే విభజన హామీలు నెరవేరుతాయని స్పష్టం చేశారు.

## రేవంత్ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు

ప్రేమ సాగర్ రావు, నిజామాబాద్ నుంచి మదన్ మోహన్ రావు మంత్రి పదవుల పైన ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఇదే సామాజిక వర్గం నుంచి జూపల్లి మంత్రిగా ఉన్నారు. నిజామాబాద్ నుంచి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఈ ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ ఖాయమని చెబుతున్నారు.

### రేవంత్ ఛాయిస్

మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ పేరు రేసులో ఉంది. మైనార్టీ వర్గానికి అవకాశం ఇవ్వాల్సి ఉండటంతో ఎవరికి దక్కుతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది. మాదిగ సామాజిక వర్గానికి మరో పదవి ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. షబ్బీర్ అలీకి కేబినెట హోదాలోనే సలహాదారుగా నియమించారు. దీంతో, సామాజికంగా సమీకరణాలను పరిగణలోకి తీసుకొని బెర్తులు ఖరారు చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలను కాంగ్రెస్ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అందులో భాగంగానే రేవంత్ పీసీసీ చీఫ్ పదవిని కొనసాగిస్తోంది. దీంతో, పూర్తి టీంతో ఎన్నికలకు సమాయత్తం కావాలని రేవంత్ భావిస్తున్నారు. దీంతో ఇప్పుడు ఎవరికి మంత్రివర్గంలో ఫైనల్ గా అవకాశం దక్కుతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

### 45 రోజుల్లో 12 కోట్ల మందికి పైగా మహిళల ఉచిత ప్రయాణం

ఎదుర్కొంటున్న ఇబ్బందులు గుర్తించామని త్వరలో 2,375 కొత్త బస్సులు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అవి అందుబాటులోకి వస్తే కొంత వెసులుబాటు కలుగుతుందని అన్నారు. అవసరమైతే వికలాంగుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతామని సజ్జనార్ హామీ ఇచ్చారు.

### విడతల వారీగా..

ప్రతీ రోజూ సగటున 27 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని వినియోగించుకుంటున్నారని సజ్జనార్ ఇటీవల తెలిపారు. 'మహాలక్ష్మి' పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తుండడంతో సంస్థ అధికారులను, సిబ్బందిని సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు ప్రశంసించారని చెప్పారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సమకూర్చుకోవాలని సంస్థ నిర్ణయించిందని తెలిపారు. ఇప్పటికే 1325 డీజిల్, మరో 1050 ఎలక్ట్రిక్ బస్సులు వాడకంలోకి తెస్తున్నట్లు చెప్పారు. ఈ 2,375 బస్సులు విడతల వారీగా అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్త బస్సుల్లో విధులు నిర్వర్తించేందుకు ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్ మెంట్ ను చేపడతామని పేర్కొన్నారు. కారుణ్య నియామకాల కింద 813 మంది కండక్టర్ల నియామక ప్రక్రియను ప్రారంభించామని అన్నారు. 80 మంది ఆర్టీసీ కానిస్టేబుళ్ల ట్రైనింగ్ ప్రస్తుతం కొనసాగుతోందని ఫిబ్రవరి మొదటి వారంలో వారంతా విధుల్లో చేరుతారని సజ్జనర్ వివరించారు.

## బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తిన ప్రొఫెసర్ కోదండరాం

కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాలేదు నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇస్తే ఎవరు కాదన్నారు అంతేగానీ, త్వరలో ప్రభుత్వం కూలిపోతుంది, పడిపోతుంది అనడం సరికాదు అని ప్రొఫెసర్ కోదండరాం హితవు పలికారు. గత పాలకులు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని వ్యాఖ్యానించారు. పైసలతో ఏమైనా చేయగలమనే అహంభావం బీఆర్ఎస్ లో ఉందని విమర్శించారు.

## కొమురవెల్లిలో లష్కర్ వారం..

### భక్తులతో కిటకిటలాడిన మల్లన్న క్షేత్రం



చేర్యాల : సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్లన్న క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో ఆదివారం.. లష్కర్ వారం సందర్భంగా సికింద్రాబాద్ భక్తులతో పాటు కరీంనగర్, మెదక్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన భక్తులు పోటెత్తారు. సుమారు 50 వేల మంది భక్తులు ఇవాళ స్వామివారిని దర్శించుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం.. పట్నాలు వేసి ముడుపులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు బోనాలు సమర్పించడంతో పాటు అమ్మవార్లకు ఒడిబియ్యం, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. లష్కర్ వారం కోసం శనివారం సాయంత్రమే భక్తులు కొమురవెల్లికి చేరుకుని మల్లన్నను ధూళి దర్శనం చేసుకున్నారు. కాగా బ్రహ్మోత్సవాల సందర్భంగా కొమురవెల్లి క్షేత్రానికి వచ్చే భక్తులకు ఆలయ ఈవో ఏ.బాలాజీ, చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అన్ని వసతులు ఏర్పాటు చేశారు.

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం

బాధ్యత తాను తీసుకుంటానని చంద్రబాబు అన్నారు. తనకు కష్టం వస్తే వివిధ రాష్ట్రాలతో పాటు 80 దేశాల్లో ప్రజలు మద్దతు తెలిపారని గుర్తు చేశారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వారు నెమరు వేసుకున్నారని ఓ నాయకుడికి ఇంతకంటే ఏం కావాలని అన్నారు. పేదవారిని ఆర్థికంగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేడు ఎక్కడ చూసినా విధ్వంసం, తుగ్లక్ విధానాలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని అందుకే 'రా కదలి రా' అని పిలుపునిచ్చినట్లు వివరించారు. జగన్ రెడ్డి 'సిద్ధం' అని మీటింగ్ పెట్టారని.. మీరు సిద్ధమంటే టికెట్లిచ్చిన వైసీపీ నేతలందరూ పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర భవిష్యత్ కోసం వైసీపీ నాయకులకు కూడా "రా కదలి రా" అని పిలుపునిస్తున్నట్లు పేర్కొన్నారు.

**వైసీపీ హయాంలో దీనస్థితిలో రైతులు :-** వైసీపీ హయాంలో అన్నదాతలు చితికిపోయారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ వర్గం ఆనందంగా లేదని.. ఆక్వా రంగం కుదేలైందని, ధాన్యం కొనుగోళ్లను కమీషన్ల పర్వం సాగుతోందని ఆరోపించారు. 'ఆక్వా రంగాన్ని బాగు చేసే బాధ్యత టీడీపీ – జనసేన తీసు కుంటుంది. లక్షా 50 వేల రుణమాఫీ చేశాం. ఒకేసారి రూ.50 వేల రుణమాఫీ చేసిన చరిత్ర టీడీ పీది. జగన్ రెడ్డి రైతు భరోసా పేరుతో ఇచ్చేది ఏడాదికి రూ.7,500 మాత్రమే. ఐదేళ్లలో రూ. 37,500 మాత్రమే ఇస్తున్నారు. ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమస్థానంలో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానం, రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆక్వాకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇస్తాం' అని చెప్పారు.

**జగన్ రెడ్డిది భస్మాసుర హస్తం :** జగన్ రెడ్డి అభిమన్యుడు కాదు అర్జునుడు కాదు భస్మాసురుడని చంద్రబాబు మండిపడ్డారు. చంద్రన్న కానుకలు, విదేశీ విద్య, రైతుల సబ్సిడీలు తీసేసిన వ్యక్తి జగన్ రెడ్డి తనకు ఇల్లే లేదంటున్నారంటూ ఎద్దేవా చేశారు. తాడేపల్లి, బెంగుళూరు, పులివెందుల, హైదరాబాద్, రుషికొండలో రూ.500 కోట్ల ప్యాలెస్ లు కట్టుకోలేదా.? అని ప్రశ్నించారు. నేడు గ్రామాల్లో ఎక్కడ చూసినా అంధకారం నెలకొందని 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం పేరుతో ప్రజల రక్తాన్ని తాగే వ్యక్తి జగన్ అని మద్యపాన నిషేధం అమలు చేయకుంటే ఓట్లు అడగబోనన్నారని మరి ఇప్పుడు ఏం చేశారని నిలదీశారు. త్వరలోనే ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరిచి పక్కన పెడతారని జోస్యం చెప్పారు.

**ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ :** బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగన్ రెడ్డి చేసిందేమీ లేదని టీడీపీ హయాంలో వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేసినట్లు చంద్రబాబు తెలిపారు. జగన్ రెడ్డి ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరిచి రివర్స్ పాలనకు రివర్స్ గిఫ్ట్ ఇస్తారని అన్నారు. అక్రమాలను ప్రశ్నించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై వేధింపులకు పాల్పడ్డారని మండిపడ్డారు. 'పెట్రోల్ రేట్లు దేశంలోనే అధికంగా ఉన్నాయి. ఆటో నడిపే వ్యక్తి ఏడాదికి రూ.24వేలు పెట్రోల్ కోసం అదనంగా ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది. రూ.10 వేలు రిపేరు ఛార్జీలు. ఫైన్ల పేరుతో వారిని వేధిస్తున్నారు. ఒక్కో ఆటో కార్మికుడిపై అదనంగా రూ.50 వేలు భారం వేసి రూ.10 వేలు ఇస్తున్నారు. పది లక్షల మంది ఉంటే 2.60 లక్షల మందికే ఇస్తున్నారు. దోచింది రూ.5 వేలు, ఇచ్చింది రూ.260. గ్రీన్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటున్నారు. ఇదంతా దోపిడీ కాదా? రవాణా రంగం కుదేలైంది. టీడీపీ పాలనలో క్లీనర్ లారీ ఓనరైతే జగన్ రెడ్డి పాలనలో ఓనరు క్లీనరయ్యాడు.' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అనారోగ్య శ్రీగా మార్చారు:** ఆరోగ్యశ్రీ పథకాన్ని అనారోగ్యశ్రీగా మార్చారని చంద్రబాబు మండిపడ్డారు. పెండింగ్ బిల్లులతో పేదవారిని వంచిస్తున్నారని మేం మహాప్రస్థానం పెడితే.. నేడు ద్విచక్ర వాహనాలపై మృతదేహాలను తరలించే పరిస్థితి ఎదురైందని అన్నారు. 'టిడ్కో ఇళ్లను పూర్తి చేయకుండా వంచించారు. పట్టాదారు పాసు పుస్తకంపైనా జగన్ రెడ్డి బొమ్మ వేసుకుంటున్నారు. సర్వే రాళ్లపైనా వేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి పతనం ప్రారంభమైంది. దేవుడు కూడా కాపాడలేరు. అందుకే స్టార్ క్యాంపెయినర్స్ అంటున్నారు. జగన్ రెడ్డి పాలనలో బాధితులందరూ స్టార్ క్యాంపెయినర్సే. 5 కోట్ల ప్రజలు స్టార్ క్యాంపెయినర్స్ గా మారి జగన్ రెడ్డిని భూస్థాపితం చేస్తామని శపథం చేయాల్సిన అవసరం ఉంది.' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**వారు రాజకీయాలకు అనర్హులు :** అనిల్ కుమార్ యాదవ్ అవినీతిపరుడని అన్నింటికీ కమిషన్లేనని చంద్రబాబు ఆరోపించారు. గోవా పాండిచ్చేరి నుంచి మద్యం తీసుకువచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ బూతులు తిట్టేవారికి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఎంత ఎక్కువ బూతులు తిడితే అంత పెద్ద టికెట్ అని పేర్కొన్నారు. ఇలాంటి వారు రాజకీయాలకు అనర్హులంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బీఆర్ఎస్ తెలంగాణకే పరిమితమా.?

దూకుడు తగ్గిస్తేనే మంచిదని సార్ నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి బీఆర్ ఎస్ ఈ సారికి తెలంగాణకే అందునా 17 పార్లమెంటుస్థానాల్లో కేవలం 16 స్థానాల(ఒకటి ఎంఐఎంకు ఇస్తారు)కే పరిమితం కానుంది. అయితే కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం పార్టీ భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని పరిశీలకులు చెబుతున్నారు. ఇప్పుడు పోటీ చేయకపోతే మరో ఐదేళ్లపాటు ఎదురు చూడడంతో పాటు అప్పటికి పరిస్థితులు ఎలా మారతాయో కూడా ఊహించలేమని కూడా వారు చెబుతున్నారు.

## తొమ్మిదోసారి సీఎంగా నితీశ్ ప్రమాణ స్వీకారం

నితీశ్‌తో పాటు మరో ఎనిమిది మందిని మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు గవర్నర్. బీజేపీకి చెందిన విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌదరిలను డిప్యూటీ సీఎంలుగా నియమించారు. జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ముగ్గురు, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి ఇద్దరు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. మహాకూటమి నుంచి బయటకొచ్చిన నితీశ్ మళ్లీ ఏడాదిన్నర తర్వాత ఎన్డీయేతో జట్టుకట్టారు. జేడీయూకు చెందిన బిజేంద్ర ప్రసాద్, విజయ్ కుమార్ చౌదరి, శ్వరణ్ కుమార్‌లు, బీజేపీకి చెందిన విజయ్ సిన్హా, సామ్రాట్ చౌదరి, ప్రేమ్ కుమార్, హిందూస్థానీ అవామీ మోర్చాకు చెందిన సతీశ్ కుమార్ సుమన్, స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్ కుమార్‌లను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. బిహార్ ముఖ్యమంత్రి పదవికి ఆదివారం ఉదయం రాజీనామా చేసిన నితీశ్ కుమార్ మళ్లీ బీజేపీ మద్దతుతో సాయంత్రమే సీఎంగా ప్రమాణం చేయడం విశేషం. జీవితంలో ఇక బీజేపీతో కలిసేది లేదని 2022 సెప్టెంబరులో ప్రకటించిన నితీశ్ ఏడాదిన్నరలోనే మళ్లీ ఎన్డీఏతో జట్టుకట్టారు. మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ బిహార్ రాజకీయ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి.

## జగన్ ఎన్నికల వరాలు

ఉంటాయని అధికార వైసీపీలో చర్చ సాగుతోంది. అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, ఉద్యోగులకు ఐఆర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు వంటి అంశాల పైన నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక, డీఎస్సీ నోటిఫికేషన్ తో పాటుగా ఉద్యోగాల భర్తీ పైన నిర్ణయం ఉంటుందని అధికార వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ఆమోదం కోసం మరోసారి మంత్రివర్గం సమావేశం కానుంది. మంత్రివర్గంలో, అసెంబ్లీ సమావేశాల్లోనూ తీసుకొనే నిర్ణయాల పైన ప్రస్తుతం చర్చ సాగుతోంది.

**అధికారమే లక్ష్యంగా :-** జగన్ తన అయిదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమం – సామాజిక న్యాయం గురించి చివరి అసెంబ్లీ సమావేశాల్లో వివరించనున్నారు. అదే సమయంలో మరోసారి తాను అధికారంలోకి వస్తే ఏం చేయనుందీ ప్రజలకు వివరించే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో రాజ్యసభ ఎన్నికలకు వచ్చే నెల షెడ్యూల్ విడుదల కానుంది. రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ కోసం ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చినా సమావేశాలు జరిగే అవకాశం లేదు. దీంతో 31న మంత్రి వర్గ సమావేశం వచ్చే నెల 6వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల వేదికగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు ప్రకటిస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## హైదరాబాద్‌లో హడలెత్తిస్తున్న ఇంటి అద్దెలు

చూపిస్తున్నాయనే కామెంట్లను సొంతం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో తాజాగా భారీగా పెరిగిన అద్దె ఇంటి ధరల ఇష్యూ వైరల్ గా మారింది.అవును హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఇంటి అద్దెలు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. ఇందులో భాగంగా రోజు రోజుకు యజమానులు అద్దెలు పెంచుకుంటూ పోతుండటంతో అద్దెలు కట్టేవారికి ఆర్థికభారం మరింతగా పెరుగుతోంది. ప్రధానంగా ఐటీ కంపెనీలు ఉండే ప్రాంతాల్లో ఈ ధరలు మరింతగా పెరుగుతున్నాయని అంటున్నారు.వాస్తవానికి కోవిడ్ కి ముందు హైదరాబాద్ లో ఇంటి అద్దెలు సామాన్యులకు అందుబాటులో ఉండేవి. ఇక కోవిడ్ సమయంలో అంతా వర్క్ ఫ్రం హెూం అయిపోయిన నేపథ్యంలో ఇంటి అద్దెలు దారుణంగా పడిపోయాయి, అసలు అద్దెకు దిగేవారే కరువైపోయారు అయితే ప్రస్తుతం చాలా కంపెనీలు వర్క్ ఫ్రం హెూం తొలగించి ఉద్యోగస్థులను ఆఫీసులకు రప్పిస్తున్నాయి. దీంతో అద్దె ఇళ్లకు గిరాకీ పెరుగుతోంది. దీంతో ఇంటి యజమానులు భారీగా పెంచుకుపోతున్నారు.

ఈ క్రమంలో 2019తో పోలిస్తే ఇంటి అద్దెలు ఎంత పెరిగాయనేదానిపై ప్రముఖ రియల్టీ సంస్థ హౌసింగ్.కాం ఓ కీలక నివేదిక విడుదల చేసింది. ఇందులో భాగంగా ఇంటి అద్దెలు ఏ మేరకు పెరిగాయి ఆన్ లైన్ లో అద్దె ఇళ్ల కోసం సెర్చ్ చేస్తున్న వారి సంఖ్య ఏ మేరకు పెరిగింది మొదలైన విషయాలు వెల్లడించింది.ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఇంటి అద్దెలు 2019 నుంచి ఇప్పటి వరకు సుమారు 25 – 30 శాతం మేర పెరిగాయని అదేవిధంగా రెసిడెన్షియల్ ప్రాపర్టీల అద్దెలు 15 – 20 శాతం మేర అధిమయ్యాయని తెలిపింది. ఫలితంగ రెంటల్ ఆదాయంలో గణనీయమైన పెరుగుదల కనిపించినట్లు నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ప్రాపర్టీల ధరలు 2019 ధరలతో పోలిస్తే ప్రస్తుతం 15 నుంచి 20 శాతం మేర పెరిగినట్లు వెల్లడించిన హౌసింగ్.కాం నివేదిక అదేవిధంగా ప్రాపర్టీలు, అద్దె ఇళ్ల కోసం ఆన్ లైన్ లో సెర్చ్ చేస్తున్న వారి సంఖ్య కూడా గణనీయంగా పేరిగినట్లు వెల్లడించింది. కొనుగోలు ఇండెక్స్ తో పోలిస్తే ఐ.ఆర్.ఐ.ఎస్. ఇండెక్స్ 23 పాయింట్లు అధికంగా ఉందని పేర్కొంది.

# షరతులు వర్తిస్తాయ్..

## అసభ్యకరంగా లేకుంటే అలాంటి సీన్లు చేయడానికి సిద్ధమే: మీనాక్షి చౌదరి





'ఇచ్చట వాహనములు నిలుపరాదు' అంటూ టాలీవుడ్‌కు పరిచయమైన హర్యానా అందం.. మీనాక్షి చౌదరి. ఆ తర్వాత 'ఖిలాడి'గా మాస్ మహారాజ రవితేజ సరసన ఆడిపాడింది. అడివి శేష్‌తో 'హిట్ 2' కొట్టేసింది. తాజాగా..'గుంటూరు కారం'లో సూపర్ స్టార్ మహేశ్‌బాబుతో తెరను పంచుకున్నది. అందచందాలతోపాటు అభినయాన్ని మేళవించి.. వరుస అవకాశాలను దక్కించుకుంటున్న 'మీనాక్షి' మనసులో మాటలు..సూపర్‌స్టార్ మహేశ్‌బాబుతో నటించే అవకాశం వచ్చిందని తెలియగానే నా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మొదటిరోజు మొదటి షాట్ కూడా ఆయనతోనే! చాలా టెన్షన్ పడ్డాను. నా భయాన్ని గమనించి.. టెన్షన్ పడొద్దనీ, కావాలంటే ఇంకొంత టైమ్ తీసుకోమని ధైర్యం చెప్పారు మహేశ్. ఆ మాటలే నాలో భయాన్ని పోగొట్టాయి. ఎంతోధైర్యం ఇచ్చాయినాకోసం నేను కొన్ని నియమాలు పెట్టుకున్నా. అందులో ప్రధానమైంది.. నా కంఫర్ట్. స్క్రిప్ట్ ఏమాత్రం అసౌకర్యంగా అనిపించినా.. ముందే చెప్పేస్తాను. ఈ కారణంగా నేను పెద్దపెద్ద ప్రాజెక్టులను కూడా వదిలేసుకున్నాను.తెరపై ముద్దులకు సంబంధించి కూడా.. కొన్ని నియమాలు పాటిస్తా. స్క్రిప్ట్ డిమాండ్ చేసి, మరీ అసభ్యకరంగా లేకుంటే.. నేను సిద్ధమే! కానీ, కేవలం ముద్దు సీన్ల కోసమే అంటే.. నేను కచ్చితంగా వద్దని చెబుతాను.తెలుగు సినిమా పరిశ్రమ నా పట్ల చాలా ఆప్యాయత చూపుతున్నది. భాష ఏదైనా మంచి సినిమాలు చేయాలని నా కోరిక. అందుకోసమే ఆచితూచి ఎంచుకుంటున్నా. డబ్బు కంటే ముఖ్యంగా.. నేను చేసే పనికి ప్రశంసలతోపాటు గౌరవం దక్కాలని కోరుకుంటున్నా.మహేశ్‌బాబు లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఆయన చాలా మంచి వ్యక్తి.. ఎంతో ప్రత్యేకం కూడా! సెట్‌లో ప్రతి ఒక్కరినీ గౌరవిస్తారు. అందుకే ఆ స్థాయిలో ఉన్నారు. ఇక రవితేజ.. ఫైర్‌బ్రాండ్! తన కామెడీ టైమింగ్ అద్భుతం.తెలుగులో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్లు వస్తున్నాయి. చాలా స్క్రిప్టులు వింటున్నాను. సినిమాల్లో బిజీగా మారడం కోసమే.. ఏ ప్రాజెక్టును పడితే ఆ ప్రాజెక్టును ఓకే చేయడం నాకు నచ్చదు. ఏదైనా ఒక గొప్ప ప్రాజెక్టులోనే భాగం కావాలని అనుకుంటున్నా. అప్పుడే, మన సత్తా ప్రపంచానికి తెలుస్తుంది.సినిమాలో నా పాత్ర ప్రాధాన్యం గురించే ఆలోచిస్తా! ఆ పాత్ర నిడివి ఎంతన్నది పట్టించుకోను. అంతిమంగా ప్రేక్షకులను ప్రభావితం చేయాలి.

'ఐటమ్ సాంగ్స్'కు నేను వ్యతిరేకం కాదు. కానీ, ఇప్పుడే చేయకూడదని మాత్రం నిర్ణయించుకున్నా!

కేవలం ఇలాంటి సినిమాలే చేయాలని గిరి గీసుకొని కూర్చోలేదు. అన్ని రకాల పాత్రలూ చేయడానికి సిద్ధంగా ఉన్నా. కొత్త విషయాలను ప్రయత్నించే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గను. ఇప్పుడు కాకపోతే, ఎప్పుడు? ప్రస్తుతం 'గుంటూరు కారం' సక్సెస్ ఎంజాయ్ చేస్తున్నా. వరుణ్ తేజ్‌తో కలిసి చేస్తున్న 'మట్కా' షూటింగ్ ఈ ఏడాది చివర్లో ప్రారంభం అవుతుంది. దాంతోపాటు మరో తమిళ సినిమాలోనూ చేస్తున్నా.

# చెట్టుగా చేయమన్నా ఓకే అనేదాన్ని!



టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కు వెళ్లిన ఎందరో తారల్లో తాప్సీ పన్ను ఒకరు. వరుస అవకాశాలతో ఆమె బిజీ అయిపోయింది. తాప్సీ బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ తాజా సినిమా 'డంకీ'లో అద్భుతంగా నటించి విమర్శకుల మెప్పు అందుకుంది. కెరీర్‌లో తారాపథంలో దూసుకుపోతున్న తాప్సీ పంచుకున్న సంగతులు ఇవిదర్శకుడు రాజ్‌కుమార్ హిరానీని విపరీతంగా అభిమానిస్తాను. ఆయన సినిమాలంటే పిచ్చి. షారుఖ్‌ఖాన్, రాజ్‌కుమార్ కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిశాక.. ఎప్పుడెప్పుడు చూస్తానా అనుకున్నాను. ఓ రోజు ఆ సినిమాలో నేను నటిస్తున్నానన్న వార్తలు బీటౌన్‌లో వినిపించాయి. గాలి కబుర్లే అనుకున్నా, నాకు భలేగా అనిపించింది. ఆ ఆనందంలో ఉండగానే ఓ రోజు రాజ్‌కుమార్ ఫోన్ చేశారు. 'ఖాన్ సినిమాలో నువ్వున్నావన్న వార్తలు వినే ఉంటావుగా! అది నిజమే!! అధికారికంగా నీకు చెబుదామని ఫోన్ చేశాను. కథ విని ఓకే చెప్పుదువుగానీ' అన్నారు. నాకు ఓ నిమిషం నోట మాట రాలేదు. వెంటనే తేరుకొని 'మీ సినిమాలో చెట్టు పాత్ర పోషించమని చెప్పినా.. నాకు ఓకే' అని చెప్పా. షారుఖ్ సినిమాలు చూస్తూ పెరిగాను. ఆయన్ను నేరుగా కలుసుకున్న సందర్భాలు లేవు. అలాంటిది ఆయనతో సినిమా అంటే కాస్త కంగారైంది. షూటింగ్ మొదటి రోజు ఏదో నార్మల్ సీన్ ఉంటుందని భావించా. కానీ, దాబాలో షారుఖ్‌తో వాదనకు దిగే సీన్ అని తెలిసింది. ఆయన చేసిన రొమాంటిక్ సినిమాలన్నీ నా కండ్లముందు కదలాడాయి. సినిమానే అయినా ఎలా వాదించేది అనిపించింది. కాసేపయ్యాక గానీ, కుదురుకోలేకపోయా.షూటింగ్ స్పాట్‌లో షారుఖ్ చాలా కూల్‌గా కనిపిస్తారు. షాట్ బ్రేక్‌లో సరదాగా మాట్లాడతారు. నాదీ ఢిల్లీనే కావడంతోనో ఏమో ఆయనతో తొందరగా కనెక్ట్ అయ్యా! ఎన్నో విషయాలు చర్చించేవారు. తన అభిప్రాయలను నిర్మొహమాటంగా చెప్పేవారు.రాజ్‌కుమార్‌తో పనిచేయడం గొప్ప అనుభూతి. ఆయన ముందుగా ఎడిటర్‌గా చేశారు. షూటింగ్‌కు ముందే సీన్లన్నీ ఎడిటింగ్ చేసినట్టు అనిపించేవి. తనకు ఎలాంటి అవుట్‌కమ్ రావాలో పక్కాగా తెలిసిన దర్శకుడు ఆయన. రాజ్‌తో పనిచేయడం చాలా తేలిక అనిపించింది.



# పట్టిందల్లా బంగారమే..

## స్వాతంత్ర్య సమరయోధురాలి పాత్రలో శృతిహాసన్

అగ్ర కథానాయిక శృతిహాసన్ పట్టిందల్లా బంగారమవుతున్నది. ఈ భామ నటించిన సినిమాలన్నీ విజయం సాధిస్తుండటంతో అదృష్ట నాయిక అంటూ అభిమానులు సంబరపడిపోతున్నారు. గత ఏడాది తెలుగులో వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, సలార్, హాయ్ నాన్న సినిమాలు ఈ అమ్మడికి మంచి విజయాలను అందించాయి. ఈ నేపథ్యంలో కథల ఎంపికలో మరింత వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకుందట శృతిహాసన్. తాజా సమాచారం ప్రకారం తమిళంలో 'వేలు నాచ్చియార్' అనే వీర వనిత పాత్రలో నటించబోతున్నదట. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న ధీర వనితగా తమిళనాట వేలు నాచ్చియార్ ప్రసిద్ధికెక్కింది. కథలోని దేశభక్తి అంశాలు, తన పాత్రలోని ధీరత్వం నచ్చడంతో ఈ సినిమాకు శృతిహాసన్ ఓకే చెప్పిందని తమిళ సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్ రోల్స్‌లోనే కనిపించిన ఈ అమ్మడు తొలిసారి స్వాతంత్ర్య పోరాట నేపథ్య కథలో నటిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత మాతృభాష తమిళంలో శృతిహాసన్ నటించబోతున్న చిత్రమిదే కావడం విశేషం.

# ఓటీటీ ప్రేక్షకులను అలరిస్తున్న అంధురాలి గాథ 'నెరు'

**డిస్నీంహాట్‌స్టార్: జనవరి 23 నటీనటులు: మోహన్‌లాల్, అనశ్వర రాజన్, సిద్ధిఖ్, శంకర్ చందుచూడన్, ప్రియమణి తదితరులు**
**దర్శకత్వం: జీతూ జోసెఫ్**



మాలీవుడ్‌లో సూపర్‌హిట్ సాధించిన సినిమాలెన్నో ఓటీటీలో బంపర్ స్ట్రీమింగ్ నమోదు చేసుకుంటున్నాయి. అలా అలరిస్తున్న చిత్రమే 'నెరు'. సీరియస్ పాయింట్‌కు కోర్టు డ్రామా జతకలిపి ఆద్యంతం ఆసక్తికరంగా మలచడంలో దర్శకుడు జీతూ జోసెఫ్ సక్సెస్ సాధించాడు. దృశ్యం, దృశ్యం-2 సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సృష్టించుకున్న జీతూ 'నెరు'లో ఏం చూపించాడు? సారా మహ్మద్ (అనశ్వర రాజన్) అంధురాలు. గుర్తుతెలియని వ్యక్తి ఆ%ం%మెపై అత్యాచారం చేస్తాడు. మట్టితో శిల్పాలు చేయడంలో సిద్ధహస్తురాలైన సారా.. తనపై అత్యాచారం చేసిన వ్యక్తి శిల్పాన్ని చేస్తుంది. దాని ఆధారంగా పోలీసులు మైఖేల్ జోసెఫ్ (శంకర్)ను అరెస్టు చేస్తారు. మైఖేల్ సంపన్నుల బిడ్డ. అతణ్ని కాపాడుకోవడానికి మైఖేల్ తండ్రి పేరుమోసిన క్రిమినల్ లాయర్ రాజశేఖర్ (సిద్ధిఖ్)ను రంగంలోకి దించుతాడు. అంధురాలు తనపై అత్యాచారం చేసిన వ్యక్తిని ఎలా శిల్పంగా చేస్తుందని వాదించి, నిందితుడికి బెయిల్ వచ్చేలా చేస్తాడు రాజశేఖర్. మరోవైపు సారా తరఫున కోర్టులో వాదించడానికి ఏ లాయరూ ముందుకురాడు. పోలీసుల సూచన మేరకు సారా కేసు తీసుకోవాల్సిందిగా ఆమె తండ్రి లాయర్ విజయ్ మోహన్ (మోహన్‌లాల్)ను ఆశ్రయిస్తాడు. చాలా రోజులుగా ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్న విజయ్ సారా కథ విన్నాక ఆమె తరఫున వాదించడానికి ఒప్పుకొంటాడు. ఇంతకీ సారాపై అత్యాచారం చేసింది ఎవరు? విజయ్ మోహన్ కేసు ఒప్పుకొన్న తర్వాత ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి? విజయ్‌కి, రాజశేఖర్ కూతురు పూర్ణిమ (ప్రియమణి)కి ఉన్న సంబంధం ఏంటి? ఇదంతా మిగిలిన కథ.

# ఫైటర్ వసూళ్ల సునామీ

హృతిక్ రోషన్, దీపికా పదుకోన్‌లు జంటగా తెరకెక్కిన ఏరియల్ యాక్షన్ ఫిల్మ్ ఫైటర్ మూవీ మౌత్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. తొలి రోజు రూ. 22.50 కోట్లు రాబట్టిన ఫైటర్ ఆపై రెండో రోజు రిపబ్లిక్ డే హాలిడే కావడంతో ఏకంగా 75 శాతం వసూళ్లు పెరిగాయి. రెండో రోజు రూ. 40 కోట్లు వసూలు చేసి సత్తా చాటిన ఫైటర్ మూడో రోజు శనివారం రూ. 28 కోట్లు రాబట్టి భారీ వీకెండ్ వసూళ్ల దిశగా దూసుకెళుతోంది. చెన్నై, హైదరాబాద్, ముంబై, పుణే, చండీఘఢ్, బెంగళూర్, జైపూర్, ఎన్‌సీఆర్, కోల్‌కతా, అహ్మదాబాద్ వంటి ప్రాంతాల్లో ఫైటర్ భారీ కలెక్షన్లు రాబడుతోందని ట్రేడ్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. శని, ఆదివారాలు మంచి కలెక్షన్లు రాబడితే ఫైటర్ వీకెండ్ కలెక్షన్స్‌లో సరికొత్త రికార్డు క్రియేట్ చేస్తుందని సినీ విమర్శకులు, ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఇక ప్రపంచవ్యాప్తంగా మూడు రోజుల్లోనే ఫైటర్ మూవీ రూ. 150 కోట్ల గ్రాస్ వసూళ్లను క్రాస్ చేసిందని ట్రేడ్ అనలిస్ట్ మనోబాల విజయబాలన్ వెల్లడించారు. కీలక ప్రాంతాల్లో ఫైటర్ వసూళ్లలో గట్టి పట్టు కనబరుస్తోందని చెప్పారు.

# సీరియల్ హీరోయిన్‌ను పెండ్లి చేసుకున్న టాలీవుడ్ విలన్

అల.. వైకుంఠపురంలో సినిమాలో విలన్‌గా చేసిన గోవింద్ పద్మసూర్య గుర్తున్నాడా? అదేనండీ.. సముద్రఖని కొడుకు పైడితల్లిగా నటించిన నటుడు! తొలి సినిమాతోనే తెలుగువారికి చేరువయ్యాడు ఈ మలయాళీ నటుడు. అల.. వైకుంఠపురంలో సినిమా తర్వాత బంగార్రాజు, లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్ సినిమాలతోనూ మెప్పించాడు. ఈయన ఇప్పుడు ఒక ఇంటివాడయ్యాడు. మలయాళీ సీరియల్ నటి గోపికా అనిల్‌ను గోవింద్ వివాహం చేసుకున్నాడు. కేరళలోని ప్రముఖ వడక్కునాథ్ ఆలయంలో వీరి పెండ్లి ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలతో పాటు కొద్దిమంది సన్నిహితుల మధ్య వీరి వివాహం జరిగింది. ఈ వేడుకకు సంబందించిన ఫొటోలను గోవింద్ తాజాగా అభిమానులతో పంచుకున్నాడు. ఇవి చూసిన పలువురు సినీ ప్రముఖులు, నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. పద్మసూర్య విషయానికొస్తే టాలీవుడ్‌లో విలన్‌గానే కాకుండా మలయాళంలో టీవీ షోలకు హోస్ట్‌గా చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక గోపిక విషయానికొస్తే.. మలయాళంలో పలు సూపర్‌హిట్ సీరియల్స్‌లో ప్రధాన పాత్రలో నటించింది. గత ఏడాది అక్టోబర్‌లో గోవింద్, గోపికల నిశ్చితార్థం జరిగింది. అయితే ఇద్దరూ సినీ ఇండస్ట్రీకి చెందినవారు కావడంతో వీరిది లవ్ మ్యారేజ్ అని చాలామంది అనుకున్నారు. కానీ తమది లవ్ మ్యారేజ్ కాదని.. పెద్దలు కుదిర్చిన పెండ్లే అని ఇటీవల పద్మసూర్య ఓ ఇంటర్వ్యూలోనూ క్లారిటీ ఇచ్చాడు.



## నాచారం డివిజన్ భారీ అక్రమ షెడ్డుకు

# జోనల్ కమిషనర్ అండదండలు

**– జెడ్ సి, ఏసిపి, డిసి కంప్లైంట్ చేసిన పట్టించుకోరు ఫోన్ చేసిన ఎత్తరు**




**నాచారం (ప్రశ్న న్యూస్)** నాచారం డివిజన్లో సీకే గార్డెన్ పేరుతో భారీ ఫంక్షన్ హాల్ అక్రమ షెడ్ నిర్మాణంపై కాప్రా సర్కిల్ ఏసీపీ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ కంప్లైంట్ చేసిన చర్యలు తీసుకోని కూల్చివేతలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాప్రా సర్కిల్ లో అవినీతి తీర స్థాయికి చేరిందని అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని తమ ఖాతాలో వేసుకుంటున్నారన్నారు. నాచారం డివిజన్ పరిధిలో భారీ అక్రమ షెడ్ ఫంక్షన్ హాల్ కోసం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతుంటే చర్యలు తీసుకోవలసిన కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి, జోనల్ కమిషనర్ పంకజ మౌనం వహించడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు లంచాలు తీసుకోవడం వల్లే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అధికారులు ప్రజలకు సేవ చేసి అవినీతి అక్రమాలపై కఠినంగా వ్యవహరించాల్సింది పోయి మామూళ్ల వ ం త ్ ం ్త ల ో వ ం ం ని గి పో ం ం ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం బాధాకరమన్నారు. జోనల్ కమిషనర్ పంకజ ఐఏఎస్ క్యాడర్ స్థాయి అధికారిని అయ్యుండి అక్రమ షెడ్డు కు అండగా నిలవడం ఎంతవరకు సమంజసమో ఆమె విజ్ఞతకే తెలియాలన్నారు. జోనల్ కమిషనర్, ఉన్నత అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడితే ఇక కిందిస్థాయి అధికారులు సిబ్బంది అవినీతి అక్రమాలు చేయడానికి ఎందుకు వెనకాడతారని ప్రశ్నించారు. జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేనప్పుడు వెంటనే తన ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోవాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే ఇలాంటి అధికారుల వల్ల వ్యవస్థ భ్రష్టు పట్టిపోతుందని సుధాకర్ పేర్కొన్నారు. అందరూ అవినీతి అక్రమాలకు పాల్పడితే ఇక జిహెచ్ఎంసి రూల్స్ ఎందుకని సుధాకర్ ప్రశ్నించారు. నాచారం సీకే గార్డెన్ అక్రమ ఫంక్షన్ హాల్ షెడ్ నిర్మాణం వెనుక ప్రజాప్రతినిధులు ఉండడం సిగ్గుచేటని బడా నాయకులు డబ్బులకు కక్కృతి పడి అవినీతి అక్రమాలను ప్రోత్సహించడం బాధాకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతే అప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారని ఈ మాత్రం ఆలోచన లేని అధికారులు రాజకీయ నాయకులు డబ్బులకు కక్కుర్తి పడడం విడ్డూరంగా ఉందన్నారు. చివరికి బడా నాయకులు సైతం డబ్బుకు దాసోహమై అధికారులు రాకుండా కూల్చివేతలు జరగకుండా అడ్డుపడడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్ పంకజాకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తడం లేదని తన కార్యాలయంలో ఫిర్యాదు చేసిన స్పందన లేదని చివరికి ట్విట్టర్ లో పెట్టిన జోనల్ కమిషనర్ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక అక్రమ షెడ్డు కు ఇటు జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు అటు బడా నాయకులు అండగా నిలబడడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ స్పందించి సీకే గార్డెన్ అక్రమ షెడ్ ను వెంటనే కూల్చివేయాలని లేని పక్షంలో జోనల్ కమిషనర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తామని సుధాకర్ తెలిపారు.






## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా

# తెలంగాణ యువతి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ఏపీ జూనియర్ సివిల్ జడ్జిగా తెలంగాణ యువతి అలేఖ్య ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి పరీక్షల్లో తెలంగాణ యువతి సత్తా చాటింది. పరీక్ష ఫలితాల్లో తెలంగాణ యువతి అలేఖ్య(24) ఫస్ట్ ర్యాంకు సాధించి సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. హన్మకొండ కు చెందిన మాధవీలత, పరిమి మనోజ్ కుమార్ దంపతుల కుమార్తె అలేఖ్య హైదరాబాద్ పెండేకంటి కాలేజీలో 2022లో న్యాయశాస్త్ర విభాగంలో ఉత్తీర్ణత సాధించారు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న తల్లి మాధవీలతను స్ఫూర్తిగా తీసుకుని తానూ జడ్జి కావాలనుకున్నారు. ఈ క్రమంలో గత ఏడాది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నియామకాల్లో ఫస్ట్ ర్యాంకులో నిలిచి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఆమెను రంగారెడ్డి జిల్లా కోర్టుల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు దీకొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పట్టోళ్ల మాధవరెడ్డి అభినందించారు. అలేఖ్య ఇంకెన్నో విజయాలను సాధించాలని కోరుకుందాం.

## పంజాగుట్ట ఏసిపికి ఎడిటర్ విజయ్

# కుమార్ శుభాకాంక్షలు

- ఉత్తమ సేవ పతకాన్ని అందించిన కేంద్రం
- సమర్థ పోలీసింగ్ అందిస్తున్న అధికారికి హోంశాఖ గుర్తింపు
- గణతంత్ర దివాస్ సందర్భంగా రాముల మోహన్ కుమార్'కు గౌరవం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పంజాగుట్ట డివిజన్ ఏసిపి శ్రీరాముల మోహన్ కుమార్ ఇటీవలే గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఉత్తమ సేవ పురస్కారం అందించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజా ప్రశ్న ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మోహన్ కుమార్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నేచర్ చిత్రం దర్శకుడు తుపాకుల సుధాకర్ , మరో దర్శకుడు టీఎన్ రాజు కలిశారు.

## టికెట్ల జారీలో అవకతవకలు

# జరగలేదు : ఈవో పెద్దిరాజు

**- భక్తుని పొరపాటు వల్ల రెండు సార్లు స్కానింగ్ దగ్గరకు వచ్చారు - టికెట్ల వ్యవహారంలో పూర్తి పరదర్శకత**
**- సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సస్పెండ్ చేస్తాం - భక్తులకు మంచి సేవలు అందించడమే మా లక్ష్యం**




**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** ఆన్లైన్ టికెట్ల జారీలో ఎటువంటి అవకతవకలు జరగలేదని ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆయా ఆర్జిత సేవల టికెట్లను, శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికెట్లను ఆన్లైన్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. లభ్యతను బట్టి ఆయా టికట్లను భక్తులు రెండుగంటల ముందువరకు కూడా ఈ టికెట్లను ఆన్లైన్ ద్వారా పొందవచ్చున్నారు .దేవస్థానం వెబ్సైట్ ద్వారా దేవస్థానం మొబైల్ యాప్ ద్వారా ఈ టికెట్లను పొందే అవకాశం కల్పించబడిందన్నారు. కాగా యస్. అరుణ్కుమార్ అనే భక్తుడు గోపూజను సదరు టిక్కెట్టును ఆ భక్తుడు ఆర్జితసేవా క్యూలైను ప్రవేశం వద్ద స్కానింగు చేయించుకోవడం కూడా జరిగిందన్నారు. తిరిగి అరుణ్ కుమార్ 27.01.2024న గోపూజను జరిపించుకునేందుకు వీలుగా ఆ భక్తుడు రెండవసారి ఆ పూజను నిర్వహింపజేసుకునేందుకు ప్రింటెడ్ టిక్కెట్టును తీసుకునే సందర్భములో 27.01.2024 తేదికి సంబంధించిన టిక్కెట్టును కాకుండా, ముందుగా అంతకుముందుకు సంబంధించిన టిక్కెట్టు తీసుకోవడం జరిగిందన్నారు. ఆన్లైన్ ద్వారా పొందబడిన టిక్కెట్లను స్కానింగు జరిగిన తదుపరే సేవాకర్తలను ఆయా సేవలకు అనుమతించడం జరుగుతుందన్నారు. కావున ఇందులో ఎటువంటి తప్పిదాలకు అవకాశం ఉండదన్నారు. అదేవిధంగా ఆయా సేవల నిర్వహణకు సంబంధించిన తనిఖీ సిబ్బంది, టిక్కెట్టు స్కానింగును క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే సేవాకర్తలను ఆయా సేవలకు అనుమతించడం జరిగిందన్నారు. టిక్కెట్ల జారీలో ఎటువంటి అవకతవకలకూ ఆస్కారం లేకుండా వుండేవిధంగా పూర్తి పారదర్శకంగా, జవాబుదారీతనముతో ఆయా టిక్కెట్లను జారీ చేసే విధంగా ఈ ఆన్లైన్ విధానాన్ని దేవస్థానం నిర్వహిస్తున్నదన్నారు. దేవస్థానానికి సంబంధించిన సాఫ్ట్వేర్ రూపొందించిన తర్వాత ముందుజాగ్రత్త చర్యలలో భాగంగా సాఫ్టువేరును సెక్యూరిటీ ఆడిట్ చేయించిన తదుపరే వినియోగములోకి తీసుకువడం జరుగుతుందన్నారు

.కావున ఈ విషయమై ఎటువంటి అపోహలకు లోనుకాకుండా వుండవలసినదిగా అందరికీ తెలియజేస్తున్నమని శ్రీశైలం ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు.






Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588